# గురుకులంలో విద్యార్థులు అదృశ్యం

**యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు**

**విద్యార్థుల ఆచూకి లభ్యం - వీడిన ఉత్కంఠ**



బి. కోత్తకోట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :
బి.కొత్తకోట సమీపంలోని సాంగికసంక్షేమ గురుకులపాఠశాలలో గురువారం మధ్యాహ్నం ఇంటర్మీడియట్ చదువుతున్న 30 మందివిద్యార్థులు అదృశ్యం కావడం కలకలం రేపింది. గురుకుళంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సీఈసీ, హెచ్ఇసి గ్రూపులకు చెందిన 30 మంది విద్యార్థులు మధ్యాహ్నం 2 గంటలకు తరగతులకు హాజరుకాలేదని గుర్తించిన టీచర్లు ఇంచార్జ్ ప్రిన్సిపల్ లక్ష్మిమి నారాయణ తెలిపారు. అధ్యాపకులు, ఇంచార్జ్ ప్రిన్సిపల్ హాస్టల్ భావనంలోకి వెళ్లి పరిశీలించారు. అయితే విద్యార్థులు కనపడక పోవడంతో పరిసరప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. అయితే విద్యార్థుల ఆచూకీ లభ్యం కాకపోవడంతో బి.కొత్తకోట, పిటియం పోలీస్‌లకు సమాచారం అందించారు. దీనితో మదనపల్లి రూరల్ సిఐ శివాంజనేయులు, బి.కొత్తకోట యస్ ఐ రామమోహన్ , పిటియం యస్ ఐ మధురామచంద్రుడు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గంటగంటకు టెక్షన్ పెరిగిపోయింది. (మిగతా IIIవ పేజీలో)

వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 03 ఫిబ్రవరి 2023

## ప్రజల సుఖ సంతోషాలే ధ్యేయంగా జగనన్న పాలన

గాలివీడు.ఫిబ్రవరి02 ప్రభాతవార్త



ప్రజల సుఖ సంతోషాలే ధ్యేయంగా సిఎం జగన్ పాలన సాగుతోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గురవారం గాలివీడు మండలం కొర్లకుంట సచివాలయం పరిధిలోని తలముడిపి, కొర్లకుంట గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి రెండు మూడు పథకాలు అందాయి. ఎమ్మెల్యే ఇంటింటా ఏ పథకం అందాయని అడుగుతుంటే ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అందాయని ప్రజలు సంతోషంగా తెలిపారు. సంక్షేమ పథకాలు అందడం లేదని దృష్టికి తీసుకొచ్చినవారి ఎదుటే అధికారుల ద్వారా పరిష్కార మార్గాన్ని చూపిస్తున్నారు. సమస్యల పరిష్కారినికే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశబెట్టిందన్నారు. ఎన్నికలలోను మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో దేశంలోనే ఆదర్శంగా జగన్ నిలుసు_న్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లా సుదర్శన్‌రెడ్డి, ఎంపిడివో శేఖర్‌నాయక్, వైస్ ఎంపిపి మిట్టపల్లి యధుబూషణ్‌రెడ్డి, అమర్‌నాథరెడ్డి, ఉమాపతిరెడ్డి, కేశవరెడ్డి, ఉమాప్రభాకర్‌రెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# వ్యవస్థ ప్రేక్షకపాత్ర పోషిస్తే.... ఇలాగే ఉంటుంది!!

**రాజంపేటలో 4 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిలో అధికారులు హెచ్చరిక బోర్డు నూనెవారిపల్లెలో 20 లక్షలు విలువ చేసే**

**స్థలంలో అక్రమ నిర్మాణాలు 'వార్త' కథనంతో కదలిన అధికారులు - కలెక్టర్, సబ్‌కలెక్టర్ సీరియస్**

వ్యవస్థ ప్రేక్షక పాత్ర పోషిస్తే ఏమి జరుగుతుంది? అధికారుల నిర్లక్ష్యం అక్రమార్కులకు వరమవుతుంది. కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తులు పరాదినం అవుతాయి. అందుకు ఉదాహరణే 'వార్త' వెలుగులోకి తెచ్చిన రాజంపేట మున్సిపల్ స్థలాల అన్యాక్రాంతంపై జిల్లా కలెక్టర్ గిరీషా, రాజంపేట సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌లు సీరియస్‌గా పరిగణించడంతో అధికారులు ఇప్పుడు కదిలారు. తీరా అక్కడికి వెళ్లి చూస్తే ప్రభుత్వ స్థలంలో ఓ వ్యక్తి ఏకంగా హెచ్చరికబోర్డు ఏర్పాటు చేసి ఈ స్థలం తమదేనంటూ బోర్డు పెట్టి ఉండడం కొసమెరుపు... కాదంటే పోలీసు బందోబస్తు మధ్య అధికారులు వెళ్లి అక్రమంగా ఏర్పాటు చేసిన బోర్డును తొలగించి ప్రభుత్వ స్థలం అంటూ బోర్డును ఏర్పాటు చేశారు. అయితే నూనెవారిపల్లె రోడ్డులో 20 లక్షలు విలువ చేసే గతంలో మరుగుదొడ్డి ఉన్న స్థలాన్ని ఆక్రమించి రూములు కట్టిన సంఘటన వెలుగు చూసింది.




ప్రభుత్వ స్థలంలో పోలీసు బందోబస్తు మధ్య బోర్డు ఏర్పాటు చేసి సబ్‌కలెక్టర్‌కు తెలియజేస్తున్న తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డి, నిషేదిత భూముల జాబితాలో సర్వేనంబరు 421, నూనెవారిపల్లె రోడ్డులో మరుగుదొడ్డి స్థానంలో వెలసిన రూములు

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త
'వార్త' దినపత్రికలో సోమవారం 'రూ.కోట్ల విలువైన మున్సిపాలిటి ఆస్తులు అన్యాక్రాంతం' శీర్షికన వార్త వెలువడడంతో జిల్లా కలెక్టర్ గిరీషా, రాజంపేట సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌లు స్పందించారు. అన్యాక్రాంతమైన భూములను పరిశీలించి సమగ్ర సర్వే చేసి ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని సరిహద్దులు నిర్ణయించాలని ఆదేశించారు. ఈ మేరకు రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, వైస్ ఛైర్మన్ మర్రి రవి, కౌన్సిలర్ దొంకా సూరిలు కూడా సబ్‌కలెక్టర్‌ను కలిసి వార్త పత్రికలో వచ్చిన కథనంతో కలిపి మున్సిపల్ ఆస్తులు పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అప్పటికే సబ్‌కలెక్టర్ ఊటుకూరులోని 13 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. రాజంపేటలో మరికొన్ని స్థలాలను పరిశీలించారు. ఇంతలోపు మన్నూరు రెవెన్యూ పొలంలోని నారపురెడ్డిపల్లెకు వెళ్లేదారిలో మున్సిపల్ స్థలాన్ని పరిశీలించేందుకు వెళ్లిన అధికారులు షాక్‌కు గురయ్యారు. ఆ స్థలంలో దేశబోయిన రఘురామయ్య పేరుతో హెచ్చరిక బోర్డు చేయడం చూసి ఆశ్చర్యపోయారు. ఈ బోర్డులో మన్నూరు గ్రామ పొలం సర్వేనంబరు 421లో 98 సెంట్లు భూమికి సర్వహక్కులు కలవని, మున్సిపాలిటికి కాని, ప్రభుత్వానికి కాని ఎలాంటి హక్కులు లేవని, ఆపేక్షించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడం చూశారు. వెంటనే సబ్‌కలెక్టర్‌ను కలిసి ఈ విషయాన్ని వివరించారు. ఈ మేరకు సబ్‌కలెక్టర్ రాజంపేట తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డితో మాట్లాడి భూమికి సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. అసలు విషయం ఏమిటంటే రెవెన్యూ వెబ్‌ల్యాండ్‌లోని అన్ని రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా ఉంది. ప్రభుత్వం ప్రకటించిన నిషేదిత జాబితాలో కూడ ఉందని తేలింది. దీంతో తహశిల్దారు సబ్‌కలెక్టర్‌కు వివరాలు తెలియజేశారు. వెంటనే మున్సిపల్ అధికారులను పిలిపించి సంబంధిత భూమిలో ప్రభుత్వ స్థలం బోర్డు ఏర్పాటు చేయాలని సబ్‌కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు తహశిల్దారు, మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్దన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, పోలీసులు వెళ్లి ప్రభుత్వ భూమి అంటూ బోర్డు ఏర్పాటు చేశారు. అక్కడ ఉన్న బోర్డును తొలగించారు. తమకు పిత్రార్జితం అంటూ హెచ్చరికబోర్డు ఏర్పాటు చేసిన వారు తెలిపారు. మీ దగ్గర భూమికి సంబంధించిన ఆధారాలు ఏమున్నాయో తీసుకురావాలని తహశిల్దారు ఆదేశించారు. మరోవైపు ఈ భూమికి సంబంధించి హైకోర్టులో పిటిషన్ కూడా ఫైల్ చేస్తామని మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి తెలిపారు. కాగా 'వార్త' వెలుగులోకి తెచ్చిన మున్సిపల్ ఆస్తుల్లో నూనెవారిపల్లె సర్వేనంబరు 840లో 2 సెంట్ల స్థలంలో గతంలో సామూహిక పబ్లిక్ మరుగుదొడ్డి ఉండేది. ఈ మరుగుదొడ్డిని బహిరంగ మరుగుదొడ్లను కూల్చివేయాలని ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిన నేపథ్యంలో అప్పట్లో నూనెవారిపల్లెలో విఘ్నేశ్వరుని ఆలయం పక్కనే ఉన్న మరుగుదొడ్డిని తొలగించారు. అయితే 10 రోజుల క్రితం ఈ స్థలంలో 2 రూములు వెలసి ఉండడం విశేషం. అసలు మున్సిపల్ అధికారులు ఎలా అనుమతి ఇచ్చారో అంతుబట్టడం లేదు. ఇకనైనా మిగతా మున్సిపల్ ఆస్తులను కూడ పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## భూములు రీ సర్వే ముమ్మరంగా జరగాలి

**-జాతీయ రహదారులకు భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి**

**-బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్‌ల నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలి**

**-వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించిన చీఫ్ సెక్రటరీ డా.జవహర్‌రెడ్డి**



రాయచోటి, ఫిబ్రవరి02 ప్రభాతవార్త
రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూములు రీ సర్వే ముమ్మరంగా జరగాలని అధికారులను చీఫ్ సెక్రటరీ డా.జవహర్‌రెడ్డి ఆదేశించారు. గురవారం విజయవాడలోని రాష్ట్ర సచివాలయం నుంచి చీఫ్ సెక్రటరీ డా.జవహర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ కీలకమైన డ్రోన్ సర్వే, ఆ తర్వాత దశల్లో జరిగే క్షేత్రస్థాయి నిజ నిర్ధారణ, గ్రౌండ్ వాలిడేషన్ వంటి పనులన్నీ ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. మొదటి దశలో రెండు వేల గ్రామాలలో, రెండవ దశలో రెండు వేల గ్రామాలలో రీ సర్వే చేపట్టడం జరిగింది. గ్రౌండ్ ట్రూతింగ్, డ్రోన్ సర్వే, మ్యుటేషన్స్ తదితర అంశాలలో లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. మొదటి ఫేజ్‌లో కరెక్షన్స్, రిజిస్ట్రేషన్లు ఫిబ్రవరి 16కల్లా పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర రహదారులు ప్రాధాన్యతను గుర్తించాలని, భూసేకరణ వేగవంతానికి చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. రబీ ఈ క్రాఫ్ బుకింగ్ గడువులోగా పూర్తి చేయాలన్నారు. వైఎస్సార్ యంత్ర సేవా పథకం గ్రౌండింగ్ వేగవంతం చేయాలన్నారు. చిరుదాన్యాల సాగు విస్తీర్ణం పెంచాలని, రోజువారి ఆహారంగా తీసుకోవడం వల్ల అనేక రోగాలను అరికట్టవచ్చని చెప్పారు. పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, నాణ్యమైన పాల ఉత్పత్తిని పెంచడమే లక్ష్యంగా వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలుకు అనుబందంగా బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్‌లను, ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్లును ఏర్పాటు చేస్తోంది. ఇళ్ల నిర్మాణాలపై పూర్తి పై అధికారులు ప్రత్యేక శ్రద్ద పెట్టి స్టేజ్ కన్వర్షన్ మీద ఫోటోస్ పెట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య సంపద యువతలో స్వయం ఉపాధి కోసం షిప్ ఆంధ్ర మినీ షిప్ రిటైల్ ఔట్‌లెట్‌లు ప్రతి మండలంలో ఒకటి చొప్పున ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిఆర్‌డిఏ పిడిని కలెక్టర్ ఆదేశించారు. రీ సర్వేలో ఆయా దశలలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. రబీ సీజన్ ఈక్రాఫ్ బుకింగ్, ఈకేవైసి మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబందిత అధికారులను కలెక్టర్ సూచించారు. చిరుదాన్యాల సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

## అధిక ధరలతో ప్రజల నడ్డి విరుస్తన్న వైసిపి ప్రభుత్వం

**మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి**



రామాపురం.ఫిబ్రవరి02 ప్రభాతవార్త
అధిక ధరలతో మధ్యతరగతి కుటుంబాలను వైఎస్సార్‌సిపి ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తున్నదని రాయచోటి నియోజకవర్గం టీడిపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఏకిలపల్లి, ముసంగివాండ్లపల్లి గోవింద వాండ్లపల్లి గ్రామాలలో గురువారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ చింతపిచ్చల రామక్రిష్ణ గౌడ్ ఆద్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక్క ఛాన్స్ అంటూ చెప్పిన మాటల మాయలో పడి మోసపోయామని ప్రజల వాపోతున్నారని ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయో ఈ సైకోను తరిమికొడదామని ప్రజలు ఎదురు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళుతూ ప్రజల నుంచి లభిస్తున్న స్పందన చాలా సంతోషంగా ఉందని సైకో పాలనలో ఏ ఒక్కరూ కూడా సంతోషంగా లేరని పేర్కొన్నారు. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, సంక్షేమం పేరుతో కుడి చేత్తో ఇచ్చి ఎడమ చేత్తో లాక్కుంటున్నారని మహిళలు బాధలు చెప్పుకొచ్చారని, వైసిపి పాలనను తరిమి కొడదామని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. నారాలోకేష్‌బాబు యువతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సిపి వల్ల రాష్ట్రంలో పాటు యువత భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని యువత ఆందోళన వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చింతపిచ్చల రామక్రిష్ణగౌడ్, వెంకటరామిరెడ్డి, సహదేవరెడ్డి, లక్ష్మారెడ్డి, ఆంజనేయులు రెడ్డి, ప్రభాకర్, భవన వెంకటరామిరెడ్డి, ఓబులేషు, చాన్ బాష, బసిరెడ్డి, నరసింహులు, రెడ్డెయ్య, గణేష్, శివ, దర్బార్, వెంకటరమణ, రాజారెడ్డి, మల్లికా ర్జున, ఫతీలి, జయరాంరెడ్డి, రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీబీఐ విచారణ.. జగన్‌కు టెన్షన్

**- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి**



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:
వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో నిజాలు తేల్చేందుకు సీబీఐ దూకుడు పెంచడంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి టెన్షన్ మొదలైందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గాయత్రి టవర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ఎంపీ వైఎస్. అవినాష్‌రెడ్డిని సీబీఐ విచారించినప్పటి నుంచి రాష్ట్రంలో పాలన గాలికి వదిలేశారని చెప్పారు. హత్యా రాజకీయాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు సీఎం మళ్లీ రాజధాని ప్రస్తావన విశాఖకు మార్పు అన్నారు. రాజధాని అంశం సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ రాజధాని విశాఖకు మారుస్తానని చెప్పడం ఆయన నియంత పాలనకు నిదర్శనమన్నారు. ఒక్క అవకాశం అంటే ప్రజలు ఇచ్చిన అవకాశ పుణ్య కాలం ముగిసిందని, ఉన్న కాస్త కాలంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై జగన్ దృష్టి సారించాలని హిత బోధ చేశారు. వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేసిన నిందితులు తప్పించుకోలేరని సీబీఐ విచారణలో నిజాలు బయటకు వస్తాయని ఆయన చెప్పారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ మాట్లాడుతూ చిన్నాన్న హత్య కేసులో ఎవరెవరి హస్తముందే జగన్‌కు ఎరుకే అన్నారు. కేసు నుంచి కడిగిన ఆణిముత్యంలా అవినాష్‌రెడ్డి బయటికి వస్తారని అంటున్న వైకాపా నేతలకు హత్య చేసింది ఎవరో తెలిసే అంటున్నారని చెప్పారు. హత్య చేసి తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని ఆయన హెచ్చరించారు.

## వైభవంగా ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలు

**టిటిడి జెఈఓ వీరబ్రహ్మాం**

ఒంటిమిట్ట, పిబ్రవరి2, ప్రభాతవార్త:
ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలు ఆంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేయాలని టిటిడి జేఈవో వీరబ్రహ్మం ఆదికారులకు సూచించారు.గురవారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో గల తన చాంబర్లో సాయంత్రంఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలపై ఆదికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ కోదండరాముని కల్యాణానికి ఆవసరమైన తలంబ్రాల తయారిని ఎప్పుడు ప్రారంభించాలనే ఆంశంపై ఆదికారలతో చర్చించారు.బ్రహ్మోత్సవాలకు డిప్యూటేషన్‌మీద నియమించే ఆదికారులు ఉద్యోగులతో పాటు శ్రీవారి సేవకులకు వసతి ఆహారం ఏర్పాట్లుపై ముందుస్తూగా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. స్వామివారి కల్యాణానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఆన్నప్రసాదాల పంపిణిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం కలింగించడానికి విరివిగా మజ్జిగ తాగునీరు పంఫిణి చేయడానికి ఆవసరమైన కౌంటర్లును సిద్దం చేసుకోవాలన్నారు.టిటిడి విజిలెన్స్ ఆదికారులు స్దానిక పోలీసులతో సమన్వయం చేసుకోని భద్రత పార్కింగ్ ఎర్పాట్లుకు ప్రణాళిక సిద్దం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆలయం కల్యాణ వేదిక వద్ద భక్తులను ఆకట్టుకునేలా పుష్పాలంకరణలు, విద్యుత్, సరపరాలో ఆంతరాయం ఏర్పడకుండా తగిన చర్యలె తీసుకోవాలని ఆదికారులను ఆదేశించారు.పంచాయతీ సిబ్బందిని సమస్వయ ం చేసుకోని పారిశుధ్యం ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రథమ చికిత్స కేంద్రాలు ఆవసరమైన మందులు సిబ్బందిని సిద్దం చేసుకోవలని సూచించారు.బ్రహ్మోత్సవాల వాహన సేవల ముందు హిందూ ధర్మప్రచార పరిషత్ భజన బృందాలచే ఆకట్టుకునేలా ప్రదర్శినలు ఉండాలని ఆలాగే కల్యాణోత్సవం రోజున చక్కటి కార్యక్రమాలు ఎర్పాటు చేయలాన్నారు. రథోత్సవ నిర్వహిణ ఎలా ఉండాలి సిబ్బంది ఎంతమంది ఆవసరం ఆనే విషయాలపై ఆయన ఆధికారులతో సమీక్షించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు గుణభూషన్‌రెడ్డి, గోవిందరాజన్, సుబ్రమణ్యం, శ్వేతా డైర్కటర్ ప్రశాంతి, ఆన్నదానం ప్రత్యేక ఆదికారి శాస్త్రి, ఆదనంపు ఆరోగ్యా దికారి డాక్టర్ సునీల్‌కుమార్,డిఎఫ్ఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెఈవో వీరబ్రహ్మం

## ఎన్నికల ముందే వైసిపికి ముస్లీంలు గుర్తుకు వస్తారా...?

**-నాలుగేళ్ల పాలనలో ముస్లీం సమాజానికి చేసిందేమిటి....?**

**-వైసిపి ముస్లీం గర్జనపై నియోజకవర్గ టిడిపి నాయకులు మండిపల్లి ధ్వజం**



రాయచోటి.ఫిబ్రవరి02 ప్రభాతవార్త
హర్ దిల్ మే వైఎస్సార్, హమ్ సబ్ జగన్ కే సాత్ అని నిన్నటి దినం గర్జ పేరుతో చేపట్టిన కార్యక్రమం తర్జన భర్జ నలా ముగిసిందని, అధికారం చేపట్టి నాలుగేళ్లయినా ముస్లీంలు గుర్తుకు రాలేదా అని ప్రస్తుతం ముస్లీం సమాజం అడుగుతున్న ప్రశ్నలు ఎన్నో ఉన్నాయని రాయచోటిలోని మండిపల్లి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసిపి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అధికారం చేపట్టిన 4 సంవత్సరాలు తర్వాత మైనార్టీలు దూరం అవుతున్నారని గుర్తించి, నేడు ప్రతి మనసులో వైఎస్సార్, మనమంతా జగన్ వెంటే ఉన్నామని నమ్మపలికే విధంగా రాష్ట్ర స్థాయిలో నాటకీయ కోణంలో కార్యక్రమాలు నిర్వహించటం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. ముస్లీం పేదలకు దుల్హన్ పథం తీసివేసినందుకు జగన్ వెంట నడవాలా? విదేశి విద్య దూరం చేసినందుకు జగన్ వెంట నడవాలా? వక్ఫ్ ఆస్తులను గాలికి వదిలి, వక్ఫ్ ఆస్తులను కాపాడాల్సిందిపోయి, కబ్జాలు చేసినందుకు జగన్ వెంట నడవాలా? మసీదులు మరమ్మ త్తులుకు నిధులు కేటాయించలేదని జగన్ వెంట నడవాలా, రంజాన్ తోఫా తీసి వేసినందుకు జగన్ వెం ట నడవాలా? ఉర్దూ బాషను పూర్తిగా నిర్వీ ర్యం చేసినందుకు, ము స్లీం మైనార్టీల, ఎస్సీ, ఎస్టీలపై దాడులు, అత్యాచారాలు, ముస్లీంల ఆత్మ గౌరవాన్ని త ొ ం గ ి ల తొక్కినందుకు, 2019 మేనిఫె స్టోలో ముస్లీంలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు పరచ నందుకు జగన్ వెంట నడవాలా? ఇస్లామిక్ బ్యాంక్ ఇవ్వనం దుకు జగన్ వెంట నడవాలా? అసలు ముస్లీంలకు ప్రత్యే కమైన ఏ ఒక్క పథకం కూడా అమలు చేయకుండా ఉన్నం దుకు జగన్ వెంట నడవాలా? అసలు ఏమి చేశారని ఎక్కడ కూడా ముస్లీం సమాజం మనసు గెలుచుకోకుండా ఏమి చేయకుండా జగన్‌తో ముస్లీం మైనార్టీలు ఏ విధంగా అడు గులు ముందుకు వేయగలరని ఆయన ప్రశ్నించారు. ఈ అరాచక ప్రభు త్వానికి చరమగీతం పాడి, తెలుగుదేశం పార్టీతోనే ముస్లీం మైనార్టీలు, దళితులు, వెనుకబడిన వర్గాల సంక్షేమం సాధ్యమని తెలిపారు.

## పాత కక్షలతోనే రేవంత్, అభిలాష్ హత్య

**- 24 గంటల్లోనే ముగ్గురు నిందితులు అరెస్ట్**

**- 2 కత్తులు, 2 సెల్‌ఫోన్లు, 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**- విలేకరుల సమావేశంలో డీఎస్పీ వెంకట శివారెడ్డి**

కడప క్రైం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:
కడప నగరంలోని వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో స్థానిక సాయిబాబా థియేటర్ పక్కన గల రఘు వైన్స్‌లో బుధవారం రాత్రి రేవంత్, అతని స్నేహితుడు అభిలాష్‌లు దారుణ హత్యకు గురైన విషయం విధితమే. ఈ కేసులో హత్యకు పాల్పడిన కడప నగరం ఎర్రముక్కపల్లె చింతలవీధికి చెందిన అన్నా దమ్ముళ్లు శ్రీరాముల గంగాధర్, అతని సోదరుడు శ్రీరాముల రాఘవ, వీరి స్నేహితుడు చింతకొమ్మదిన్నె మండలం ఇందిరానగర్‌కు చెందిన షేక్ ఖాదర్ వల్లీ అనే ముగ్గురిని వన్‌టౌన్ పోలీసులు గురువారం అరెస్టు చేసినట్లు కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి తెలిపారు. వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన 2 కత్తులు, 2 సెల్‌ఫోన్లు, 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. హత్య జరిగిన 24 గంటల్లోపే వన్‌టౌన్ సీఐ ఎన్.వి.నాగరాజు ఆధ్వర్యంలో ఎస్సై పెద్ద ఓబన్న, వారి సిబ్బంది ప్రత్యేక టీంలుగా ఏర్పడి రాబడిన సమాచారం మేరకు సి.కె.దిన్నె మండల పరిధిలోని పబ్బాపురం సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ వద్ద వీరి ముగ్గురిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. కేవలం పాత కక్షల కారణంగానే రేవంత్, అభిలాష్‌లను హత్య చేసినట్లు తెలిపారు. స్థానిక రాజారెడ్డివీధికి చెందిన పేటా రేవంత్ అతని స్నేహితుడు కోఆపరేటీవ్ కాలనీకి చెందిన అభిలాష్ తో కలిసి బుధవారం రాత్రి 8.40 గంటల సమయంలో రఘు వైన్స్‌లో మద్యం సేవించడానికి వెళ్లారు. అదే సమయంలో అతనికి గతంలో పరిచయం ఉన్న శ్రీరాముల గంగాధర్ అనే వక్తి కూడా మద్యం సేవించడానికి వచ్చి రేవంత్, గంగాధర్‌ల మధ్య మాటామాటా వచ్చి గతంలో ఉన్న పాత కక్షల కారణంగా రేవంత్‌ను ఎలాగైనా హత్య చేయాలన్న ఉద్దేశంతో అతని తమ్ముడు రాఘవకు ఫోన్ చేసి బార్ వద్దకు రావాలని చెప్పాడు. అదే సమయంలో రాఘవ తనకు పరిచయం ఉన్న ఖాదర్‌బాషాను కూడా వెంట పెట్టుకొని బార్ వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో (మిగతా IIవ పేజీలో)



విలేకరుల సమావేశంలో డీఎస్పీ, సిబ్బంది

## జవహార్ రెడ్డి రాకకై ముద్దనూరులో ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ, జె.సి.లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ అంబ్బురాజన్

ముద్దనూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ముద్దనూరుకు రానున్న సందర్భంగా, ఇక్కడ జరిగే ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అన్బురాజన్, జిల్లా జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మలు ఏర్పాట్లు పరిశీలించారు. అలాగే ఆయన పాల్గొనబోయే కార్యక్రమాల వివరాలపై ఇక్కడి అధికారులతో మాట్లాడారు. ఏర్పాటులను స్వయంగా పరిశీలించారు. ఇది ఇలా ఉండగా బుధవారం జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఇక్కడికి విచ్చేసి ఏర్పాట్లు పరిశీలించిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, ముద్దనూరు జిల్లా (మిగతా IIవ పేజీలో)

## వాహన యజమానులు త్రైమాసిక పన్నులు చెల్లించాలి

**ఉపరవాణా కమిషనర్ మీరా ప్రసాద్, ఏఆర్ అదనపు ఎస్పీ క్రిష్ణారావు**



కడప వైద్యవిధానం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :
ప్రతి రవాణా వాహన యజమాని మూడు నెలలకు ఒకసారి.. వారి వాహన ములకు సంబంధించి త్రైమాసిక పన్నులు ఖచ్చితంగా చెల్లించాలని ఉప రవాణా కమిషనర్ ఈ. మీరా ప్రసాద్ పేర్కొన్నారు. పన్నులు చెల్లించకుండా తిరిగే వాహనముల తనిఖీలో భాగంగా గురువారం కడప, వల్లూరు, కమలాపురం, ఎర్ర గుంట్ల, ముద్దనూరు మండలాల్లో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా శాఖకు పన్నులు చెల్లించకుండా తిరిగే వాహనముల తనిఖీ నిమిత్తం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలను ఏడు రూట్లుగా విభజించి మూడు ప్రత్యేక బృందాలతో ప్రతిరోజు తనిఖీలు నిర్వహించేలా రవాణా శాఖ కార్యచరణ రూపొందించిందన్నారు. అందులో భాగంగానే గురువారం కడప, వల్లూరు, కమలాపురం, ఎర్రగుంట్ల, ముద్దనూరు మండలాల్లో తనిఖీలు నిర్వహిం చి 67 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. వారి నుండి మొత్తం రూ.10.80 లక్షల జరిమానా సొమ్మును వసూలు చేయడం జరిగిందన్నారు. కావున వాహన యజమానులు ఈ విషయాన్ని గుర్తుంచుకొని సకాలంలో పన్నులు చెల్లిం చవలెనని ఆయన సూచించారు.

## బి. కొత్తకోటలో లక్షలు విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా..!

**అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న పట్టించుకోని రెవెన్యూ సిబ్బంది**

**సర్వే నంబర్ 1861/3లో అక్రమ కట్టడాలు నిర్మాణం**



బి. కోత్తకోట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :
పేదలకు సెంటు భూమి ఇవ్వాలంటే అధికారులు సవాలక్ష ప్రశ్నలు అడుగుతారు కాళ్ళు అరిగేల కార్యాలయాలు చుట్టూ తిప్పుకుంటారు. అయితే కొందరు అక్రమార్కులు ప్రభుత్వ భూములను దర్జాగా ఆక్రమిస్తుంటే చూసి చూడనట్లు వ్యవహరించడం అధికారులకు ఆనవాయితీగా మారింది. రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ భూములు బడా బాబులు కబ్జా కోరల్లో చిక్కుకున్నాయి .అధికారుల అండ, పాలకుల దండ ఉంటే చాలు ఆక్రమణకు కాదేది అనర్హం అన్నట్లుగా ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న దిక్కు లేకుండా పోయింది. ప్రభుత్వ భూములు ప్రస్తుతం కోట్ల రూపాయల విలువలకు పడుగులెత్తుతున్నాయి. గతంలోని బి.కొత్తకోట మండల రెవిన్యూ కార్యాలయంలో విధులు నిర్వహించిన ఇద్దరు తహాశీల్దార్లు మాయాజాలానికి మండలంలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయి. మండల కార్యాలయంలో జరిగిన మాయాజాలానికి ప్రభుత్వ భూములు నకిలీ పాసుపుస్తకాలు, నకిలీ పట్టాలు చేయడం అవి ఇప్పుడు ఎన్నో పుట్టుకొచ్చి సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాల్లో రిజిస్టర్ కూడా జరుగుతున్నాయి. అలాగే మండలంలోనే కాకుండా మండల కేంద్రమైన బి.కొత్తకోట నగర పంచాయతీలో కోట్ల విలువ చేసే కమర్షియల్ స్థలాలను కూడా కబ్జా చేసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం గమనార్హం. అలాగే మండలంలోని చాలా చోట్ల నకిలీ పాసుపుస్తకాల ద్వారా సృష్టించిన ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నారు. కానీ వాటిపై ఇప్పటికీ రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టిన దాఖలాలు లేకపోవడం విడ్డూరం ఇప్పటికీ బి.కొత్తకోట మండలంలో వందల ఎకరాలు ప్రభుత్వ భూములు కబ్జా కోరల్లో చిక్కుకున్నాయి. ప్రజలు వీటిపై ప్రశ్నించినప్పుడు అధికారులు తూతు మంత్రంగా బోర్డులు పెట్టి మళ్లీ తొలగించడం ఆనవాతిగా మారింది. ఫిర్యాదు చేసినా ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు పెట్టి మళ్లీ ఎందుకు తొలగిస్తున్నారు ప్రజలకు అర్థం కాక ప్రశ్నార్థకంగా మారింది. చేతులు తడిపితే చాలు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న కబ్జాదారులకు పరోక్షంగా మండల అధికారులు సహాయ సహకారాలు అందిస్తున్నారని మండల ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. గతంలో (మిగతా IIవ పేజీలో)

## 5న ఎన్ఎంఎంఎస్ పరీక్షలు

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



మదనపల్లెలో ఈనెల 5న నేషనల్ మెయిన్స్ కమ్ మెరిట్‌స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) రాతపరీక్ష నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. గురువారం ప్రశ్నా పత్రాలు రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు చేరాయి. విషయం తెలుసుకొన్న ఉపాధ్యాయులు స్టేషన్‌కు చేరుకొని ప్రశ్నా పత్రాలను భద్రపరచి సీలు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదివే విద్యార్థులు ఈ పరీక్షలు రాస్తున్నారన్నారు. మండలంలో మొత్తం 1000 మంది వరకు హాజరవుతారన్నారు. పరీక్షలు ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వందమంది విద్యార్థులను స్కాలర్‌షిప్‌కు ఎంపిక చేస్తారన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి గంట ముందుగానే చేరుకొని నోటీస్‌బోర్డులో ఉంచిన హాల్ టికెట్లనెంబర్లను సరిచూసుకోవాలని సూచించారు.

## వాసుదేవుని అవతారంలో శ్రీలక్ష్మి జనార్ధనస్వామి

రామసముద్రం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి జనార్ధన స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు గురువారం వాసుదేవుని అవతారంలో భక్తులకు స్వామివారు దర్శన మిచ్చారు. స్వామికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, విశేషాలంకరణలు నిర్వహించి శ్రీ నారాయణుని అవతారంలో భక్తులకు భ్యాగం కల్పించారు. స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామి కృపను కల్పించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారథి బటర్, కులశేఖ బటర్, భక్తులు పాల్గొన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన అవసరం

కురబలకోట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



ఇంజనీరింగ్ విద్యార్థులు ఇంటిలి జెన్స్‌పై అవగాహన పెంచు కోవాలని గెస్ట్ లెక్చరర్ డాక్టర్ వెనింగ్ స్టెన్ అన్నారు. గురువారం మిట్స్ కళాశాలలో ఇన్‌సైడ్‌ఆఫ్ టాస్క్ ఇన్ డేటాసైన్ అండ్‌ఏఐపై గెస్టు లెక్చరర్ నిర్వహించారు. శ్రీనగర్‌కు చెందిన నేషనల్ ఇన్‌స్ట్యూట్‌ఆఫ్ టెక్నాలజి యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఏఐ ప్రపంచాన్ని శాసిస్తోందని తెలిపారు. మనం వాడే ప్రతి డిజిటల్ వస్తువులో ఏఐ ఇమిడి ఉంద ని తెలిపారు. సాఫ్ట్‌వేరులో కూడా ఉందన్నారు. ఇప్పుడు ఆర్ట్స్‌గ్రాఫిక్, పెయింట్స్, పెంటాటి ప్రాజెక్టుల్లో కృత్రిమ మేధా సదస్సు బాగా ఉపయోగ పడుతుందన్నారు. డేటాకు సంబంధించిన రంగాలకు డిమాండ్ అధికంగా ఉందన్నారు. కార్యక్రమం లో అధ్యాపకులు, విద్యార్థులు, విభాగాదిపతిలు పాల్గొన్నారు.

## దేవునికి మానవాళికి మధ్యవర్తి మరియ తల్లి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

చీకటితో నిండిన లోకంలో మనుషు లందరినీ పవిత్రులుగాను పరిశుద్ధులుగాను చేయుటకు మరియ తల్లి అటు దేవునికి అటు మానవాళికి మధ్యవర్తిగా ఉన్నారని మరియు తల్లి ద్వారా మనకు పరలోకానంద భాగ్యం, రక్షణ కలుగుతుం దని సదుం విచారణ గురువులు ఫాదర్ ఎండీ ప్రసాద్‌రావు అన్నారు. లూర్దు మాత ఉత్సవాలు మరియాపురం కడప డీన్ పెండ్లికట్ల అబ్రహాం పతాకాన్ని ఆవిష్కరించి పావురాలను ఎగురవేసి అంగరంగ వైభవంగా ఉత్సవాలను ప్రారంభించారు. మొదటి రోజు దివ్య బలి పూజను సమర్పించారు. లూర్దుమాత తేరును పురవీధుల గుండా పరిశుద్ధ గీతాలాపన చేస్తూ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు బిరుసు రాజా, కైపు చంద్ర, లూర్దురాజు, రూపేష్, ప్రభుదాస్, ఆరోగ్యస్వామి, పీటర్, ప్రభాకర్, బాల సుందరం, సాగర్, ప్రకాష్‌రెడ్డి, సిస్టర్లు, తిరునాల కమిటీ సభ్యులు, విశ్వాసులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష

దువ్వూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభాభవన్‌లో గురువారం మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డిలు గ్రామాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్న కాలనీలలో పక్కా గృహాల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని వెంటనే గృహాల నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ముగిసినందున లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేలా చూడాలన్నారు. గుడిపాడు, చింతకుంట, దువ్వూరు, ఎడమడక గ్రామాల్లోని జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని తెలిపారు. మండలంలో సుమారు 5 గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లు పూర్తి కావాల్సి ఉందన్నారు. గ్రామ సచివాలయ పరిధిలో ఇటీవల గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో రూ.20లక్షలు నిధులు కేటాయించారని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు రమాకుమారి, వెలుగు ఏపీఎం శ్రీధర్, మండల స్థాయి అధికారులు, కార్య దర్శులు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రగ్బీ పోటీల్లో పుల్లారెడ్డిపేట విద్యార్థి ప్రతిభ

దువ్వూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ పాఠశాల 8వ తరగతి విద్యార్థి టి.ప్రణీత్ రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలో విశేష ప్రతిభ కనబరిచి 3వ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు అహల్యాబాయి తెలిపారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు కర్నూలులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొన్నాడని రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం రావడం పట్ల తోటి విద్యార్థులు హైస్కూలు విద్యార్థులు, పీఈటీ శివారెడ్డి అభినందించారు. వైఎస్ఆర్ జిల్లాకు 3వ స్థానం లభించినట్లు తెలిపారు.

## రాచమల్లుకు సవాల్ విసిరిన ఉక్కు ప్రవీణ్

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి తెదేపా ప్రొద్దుటూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఉక్కు ప్రవీణ్ కుమార్‌రెడ్డి సవాల్ విసిరారు. గురువారం కడప నగరంలోని గాయత్రి టవర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొంగ నోట్ల చలామణి చేస్తూ బెంగళూరు పోలీసులకు పట్టుబడిన రాష్ట్ర బొందలి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రసపుత్ర రజినిపై సీబీఐ కేసు బదిలీ చేయమని లేఖ రాయాలని లేకపోతే 48 గంటలు తరువాత నా దగ్గర ఉన్న ఆధారాలతో నేనే సీబీఐకి లేఖ రస్తానని సవాల్ విసిరారు. దొంగ నోట్ల వెనక ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ఉన్నారని తెలిపారు. దొంగ నోట్ల చలామణి కేసులో పట్టుబడిన రజినిని పార్టీ నుంచి తొలగించి చేతులు దులుపుకున్నారన్నారు. ప్రొద్దుటూరుకు చెందిన వ్యక్తి దొంగ నోట్ల కేసులో పట్టుబడితే స్థానిక పోలీసులు కూడా దీనిపై స్పందించ లేదన్నారు. మీడియా దృష్టికి వచ్చే వరకు తనకు తెలియదన్న ఎమ్మెల్యే గత నెల 19వ తేదీన రసపుత్ర రజనీ పట్టుబడితే ఆమెతో మూడు రోజుల పాటు ఫోన్‌లో మాట్లా డారని అందుకు సంబంధించిన సాక్షాలు కూడా బయట పెడతానని తెలిపారు. ప్రొద్దుటూరులో దొంగ నోట్ల ప్రింటింగ్ కేంద్రంగా మార్చింది రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి అని ఆరోపించారు.

## పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

మైదుకూరు ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



మైదుకూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గురువారం మధ్యాహ్నం పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించిన ప్రయాణికులు పోలీసులకు తెలియజేశారు. పోలీసులు అతనిని చికిత్స కొరకు 108 అంబులెన్సులో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇతను గంజికుంట గ్రామపంచాయతీ ఏకర్ల పాలెం గ్రామమునకు చెందిన అనిల్ గా గుర్తించారు. అతను ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు అన్నారు.

## ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ వైద్య సేవలపై అవగాహన

కాశినాయన, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :



మండలంలోని గొంటువారిపల్లె, బాలాయపల్లి గ్రామాలలో వైద్యాధికారి ప్రశాంతి ఆధ్వర్యంలో గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ వైద్య సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 73 మందికి వైద్య సేవలందించి వారికి మందులు అందించినట్లు డా॥ ప్రశాంతి తెలిపారు. వీరిలో 7 మంది గర్భిణీ స్త్రీలకు, ఇద్దరు బాలింతలకు, 5 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి తగు మందులు అందించారు. షుగర్, బీపి, జలుబు, దగ్గు, ఆయాసం, కడుపు నొప్పి, చర్మ వ్యాధులు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగింది. 14 రకాల పరీక్షలైన అంటు వ్యాధులు, అంటు వ్యాధి కాని వ్యాధులు, హెచ్ఐవి, బిపిలిస్, అయోడిన్, వాటర్ పరీక్షలు, టీబి (స్ఫూటం) మొదలైన పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, 67 రకాల మందులు కూడా అందుబాటులో ఉన్నాయని సిహెచ్‌వో శిరీష తెలిపారు. గ్రామంలోని అంగన్వాడీ స్కూల్‌ను సందర్శించి పిల్లలకు ఇచ్చే ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, అంగన్వాడీ స్కూల్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి అంగన్వాడీ టీచర్‌కు పలు సూచనలు ఇచ్చారు. బాలాయపల్లి గ్రామ ప్రజలు ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయ ఏఎన్ఎం పద్మ గ్రామ ప్రజలకు తెలియపరిచారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారులు శ్రీనివాస రెడ్డి, సుబ్బరాయుడు, సిహెచ్‌వో శిరీష, ఏఎన్ఎంలు, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు, బాలాయపల్లె, హరిజనవాడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి సేవా ట్రస్ట్ సేవలు అభినందనీయం

బ్రహ్మంగారి మఠం, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :



విద్యా యజ్ఞం పేరుతో ఉమ్మడి కడప జిల్లాలో జిల్లా వ్యాప్తంగా ఉన్నటు వంటి కస్తూర్బా పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేస్తున్న శ్రీ గాయత్రి సేవా ట్రస్ట్ సేవలు అభినందనీయం అని ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ పేర్కొన్నారు. కస్తూర్బా విద్యాలయంలో శ్రీ గాయత్రి సేవా ట్రస్ట్ ఫౌండర్ ఛైర్మెన్ డా॥ నిగినే వెంకటేశ్వర్లు చేతుల మీదుగా 38 మంది 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముండ్లపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ సేవా ట్రస్ట్‌ల ద్వారా ప్రోత్సాహం అందిపుచ్చుకొని విద్యార్థులు పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని, విద్యను బోధిస్తున్న గురువులకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావా లని విద్యార్థులకు తెలియజేశారు. కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ అనూష మాట్లా డుతూ విద్యా యజ్ఞంలో భాగంగా మా పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసి శ్రీ గాయత్రి సేవా ట్రస్ట్ వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ట్రస్ట్ కార్యదర్శి మధు, ఉప కార్యదర్శి శివానందరెడ్డి, ట్రస్ట్ సభ్యులు సుబ్బయ్య, పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మైక్రో ఇరిగేషన్‌పై సమీక్ష సమావేశం

### - వ్యవసాయ సహాయ సంచాలకులు మర్రిపాటి నాగరాజ

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :



బద్వేలు డివిజన్‌లోని నాలుగు మండలాల్లోని రైతు భరోసా గ్రామ వ్యవ సాయ సంచాలకులకు వ్యవసాయ కార్యాలయం నందు సమీక్ష సమావేశం నిర్వ హించారు. వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం, గత సంవత్సరం నీటి లభ్యత బాగుంది కానీ మనం నీటిని సేవ్ చేయాలని, మనం నీటిని పొలంలో కాలువల ద్వారా పంపిస్తే సుమారుగా భూమి పీల్చుకొని వృధా అవుతాయని, డ్రిప్ ఉప యోగించుకుంటే నేరుగా మొక్కలకు నీరు అంది నీరు మనకు ఇంకా కొన్ని రోజుల పాటు ఉపయోగపడుతుందని, డ్రిప్‌లు అప్లయ్ చేసిన కొంత మంది కొన్ని కంపెనీల వాళ్ళు త్వరగా మెటీరియర్ రైతులకు అందించనున్నట్లు పేర్కొన్నారు. వారితో సంబంధిత రైతు భరోసా కేంద్రాలతో కలిసి ఉపయోగించు కోవాలని, ఉద్యాన పంటలకై కాకుండా వ్యవసాయ పంటలకు కూడా ఉపయోగ పడుతా యని పేర్కొన్నారు. ఎందుకంటే ఔట్‌పుట్ క్వాలిటీ బాగుంటుందని, కాలువల ద్వారా వ్యవసాయం చేసే కన్నా డ్రిప్ ద్వారా వ్యవసాయం చేయడం నెలకొంటు కొని నీరు వృధా కాకుండా ఉంటుందని, సారవంతమైన మట్టి కొట్టుకుపోకుండా ఉంటుందని, దిగుబడి తగ్గే అవకాశం ఉందని, ఎత్తు పల్లాలు ఉన్న భూములలో తప్పనిసరిగా డ్రిప్‌లు ఉపయోగించాలని అన్నారు. అనంతరం డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బద్వేలు మండల వ్యవసాయ అధికారి చంద్ర మోహన్ రెడ్డి, అట్లూరు రామకృష్ణయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య, గ్రామ వ్యవసాయ సంచాలకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు

పీలేరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్తః



రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు సందర్భంగా రాయచోటి డిపో నందు ఉన్నతాధికారులచేత పీలేరు డిపోకు చెందిన డ్రైవర్లు 33 సంవత్సరాల కాలం లో ఎటువంటి ప్రమాదాలు చేయని వి.రాజగోపాల్, 32 సంవత్సరాలు డ్రైవింగ్ చేసిన ఏపి .సాహెబ్‌ను అన్నమయ్య జిల్లాలో ప్రథమ, ద్వితీయ స్థానం వచ్చినందుకు శాలువతో సత్కరించి నగదు ప్రోత్సాహక బహుమతులు రూ.1500, రూ.1000లను అందించారు. డిపోస్థాయిలో 30 సంవత్సరాలుగా ఎలాంటి ప్రమాదం చేయని డ్రైవర్లను ఎస్.ఎం.వల్లి, జి.ఎర్రయ్య, వి.ఉమాపతి డ్రైవర్లను నగదు బహుమతులతో సన్మానించారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రవాణాశాఖ అధికారి ఎం.జగదీష్, డీఎస్పీ శ్రీధర్, మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్లు అజయ్‌కుమార్, చీఫ్ డిప్యూటీ మెకా నికల్ ఇంజనీర్ ఇబ్రహీం, జిల్లాలోని అన్ని డిపో మేనేజర్లు పాల్గొన్నారు.

## 7న మండల సమావేశం

పుల్లంపేట, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

పుల్లంపేట మండల సర్వసభ్య సమావేశం ఈనెల 7న నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి ప్రకాశం ఒక ప్రకటనలో తెలిపారు. 7వ తేది ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ సభాభవనంలో అజెండా ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. అధికారులు అందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని, తగిన సమాచారంతో ఉండాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి మండలాధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, జడ్‌పిటిసిలు హాజరవుతారని, మండలస్థాయి అధికారులు అందరూ పూర్తి సమాచారంతో తప్పక హాజరు కావాలని, ఈ మేరకు అన్నిశాఖలకు నోటీసులు పంపినట్లు ఆయన వివరించారు.

## ముఖ్యమంత్రి జగన్ సేవలు మరువకండి : ఎమ్మెల్యే

ముద్దనూరు జనవరి 2, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైయస్ జగ న్మోహన్ రెడ్డి చేస్తున్న సేవలను, ఎప్పటికీ మరువద్దని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ముద్దనూరు మండలంలోని చెన్నారెడ్డి పల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇక్కడ ప్రజలతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సేవలను ఏనాటికి మరువ వద్దన్నారు. ప్రతి ఒక్క పేదను ఆదుకునేందుకు పథకాలు ప్రవేశపెట్టి, ఒక్కొక్క పథకం ద్వారా కోట్లాది రూపాయలను పేదలకు అందివ్వడం జరుగు తోందన్నారు. లక్షలాది మంది పేదలు లబ్ధి పొందుతున్నారని, ఇంతటి అమూల్య మైన సేవ చేసే ముఖ్యమంత్రి జగన్ ను ఎన్నడూ, ఎప్పటికిని మరువ వద్దు అన్నారు. ముద్దనూరు మండలంలోని చెన్నారెడ్డి పల్లి గ్రామంలో, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.సమస్యల పరిష్కారానికి అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలన్నారు. కార్యక్రమంలో ముద్దనూరు మాజీ మండలా ధ్యక్షుడు కేవీ ముని రాజారెడ్డి, ముదునూరు మండల వైఎస్ఆర్‌సిపి కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, ముద్దనూరు మండల స్థాయి అధికారులు, సీఐ సుదర్శన్ ప్రసాద్, ఎస్సై శివప్రసాద్, మాజీ ఎంపీటీసీ వరద రెడ్డి, ప్రముఖ నాయకులు డాక్టర్ నవజ్యోతి రెడ్డి, ముద్దనూరు మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వీరాంజనేయ రెడ్డి, రాము, శంకర్ రెడ్డి, రమణారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ప్రతాప్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## దళిత గిరిజన వ్యతిరేక మనువాద మతోన్మాద బడ్జెట్

పీలేరు, ఫిబ్రవరి02 ప్రభాతవార్తః



స్థానిక మాలమహానాడు కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ కుమార్, రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగిరిమడుగు సుభాష్ మాట్లా డుతూ 2023-24 బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిటన బడ్జెటలో ఆర్థిక శాఖ మంత్రి వర్యులు నిర్మలా సీతా రామన్ 10 శాతం సెజ్ పెంచినట్లు బడ్జెట్ చూపించిన సామాజిక న్యాయ సాధికారత దళితుల కోసం కేటాయించిన గత బడ్జెట్ కన్న తక్కువ కేటాయించిన ఘనత నేటి మనువాద మతోన్మాదులకు దక్కుతుంది. ఎస్సీ,ఎస్టీ సంక్షేమానికి నామ మాత్రపు కేటాయింపులు చేసింది. దేశంలో 16 శాతం ఉన్న షెడ్యూల్ కులాలకు కేవలం 3.5 శాతం మాత్రమే బడ్జెట్‌లో కేటాయించారు. ఉపాధి పను ల కోసం 89 వేల కోట్ల నుంచి 60వేల కోట్లు తగ్గించారు. దళిత గిరిజన గ్రామీ ణ పేదలకు తీవ్ర అన్యాయం చేసే మనువాద మతోన్మాదుల బడ్జెట్‌ను మాల మహానాడు వ్యతిరేకిస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మండల కోశాధికారి మద్దెల బాలగంగాధర ఆనంద్, జనార్ధన్, రాజేంద్రబాబు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న మినీలారీ... వ్యక్తి మృతి

పీలేరు,ఫిబ్రవరి 2 ప్రభాతవార్తః



ఆగి ఉన్న లారీని ఓ మినీలారీ ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మతిచెందిన సంఘటన గురువారం ఉదయం పీలేరు పట్టణం శివారులో జరిగింది. పీలేరు పోలీసుల కథనం మేరకు టమోటా లోడు కోసం చిత్తూరు నుంచి కలకడకు వెళుతున్న మినీలారీ గురువారం ఉదయం చిత్తూరు మార్గంలోని పెట్రోలు బంకు వద్ద విద్యుత్ స్తంభాల లోడుతో ఆగి ఉన్న లారీని మినీ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో మినీలారీ డ్రైవరు చిత్తూరు జిల్లా పాకాల మండలం పదిట్ల బైలు పంచాయతీ పూలావారిపల్లెకు చెందిన నాగార్జున (35)కు తీవ్రగాయాలు కావడంతో అక్కడి కక్కడే మతిచెందారు. ప్రమాద తీవ్రత కు మినీలారీ నుజ్జునుజ్జు అయిపోవడంతో పీలేరు ఎస్సై నరసింహుడు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని జేసీబీ సాయంతో వాహనాలను వేరు చేయాల్సి వచ్చింది. నాగార్జున మతదేహాన్ని పీలేరు ప్రభుత్వాసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. మృతునికి భార్య గంగాభవాని, కుమారుడు ఉన్నారు. నాగార్జున మృతితో కుటుంబంలో విషాదం నెలకొంది.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ

మైదుకూరు ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు పరిధిలోని సాయిబాబా గుడి దగ్గర పైపులై నిర్మాణానికి మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం బద్వేల్ రోడ్డులోని శాంతినగర్ - జోసఫ్ పేట పరిధిలోని పైపులై నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ డి. రాముడు, మహిళా అధ్యక్షురాలు పల్లపోతుల కిరణ్మయి. అట్లూరు సుబ్బారెడ్డి వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగ వైకల్య నిర్మూళనే ప్రధాన లక్ష్యం



గోపవరం,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త;

అంగ వైకల్య నిర్మూళనే ప్రదాన లక్ష్యం అని వైద్యాదికారి జియాఉల్లా అన్నారు. లెప్రసి వ్యాదిపై అవగాహణా సదస్సు ను గురువారం నిర్వహించారు. మడకలవారిపల్లె గురుకుల పాఠశాలనందు ఈ కార్యక్రమం జరిగింది.మహాత్మాగాంధీ వర్ధంతి సందర్బంగా ఈ నెల 13 వరకూ ప్రత్యేక ఆరోగ్య అవగాహణా సదస్సులను నిర్వహిస్తారు.అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సంపూర్ణారోగ్యంతోనే సమాజాభివృద్ధి సాద్యం అవుతుందన్నారు.తేలిక పాటి వ్యాదుల పట్లా అశ్రద్ధ చేయరాదన్నారు. ప్రభుత్వం అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియేగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆపాఠశాల ప్రిన్సుపాల్ సునిత, హెల్త్ సూపర్ వైజర్ శివరామిరెడ్డి, సిహెచ్ఓ గౌస్,ఆరోగ్య కార్యకర్త అఖిల భాను, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పట్లా విద్యార్దుల తల్లి తండ్రులు ఆనందోత్సాహలను వ్యక్తం చేస్తూన్నారు.

## విద్యార్దులకు తిది భోజనం ఆందించిన ఉపాధ్యాయుడు

ఒంటిమిట్ట, ఫిబ్రవరి1, ప్రభాతవార్త:



మండలంలోని చింతరాజు పల్లిలోని జిలా పరిషత్ పాఠశాల విద్యార్దులకు తిది బోజనం ఏర్పాటు చేసినట్లు యుటిఎఫ్ జిల్లా ప్రదానకార్యదర్శి పాళెంమహేష్ బాబు తెలిపారు.ఈ పాఠశాలలో పని చేస్తున్న స్కూల్ ఆసిస్టెంట్‌గణిత ఉపాధ్యాయుడు జానపాటిశ్యామ్‌సుందర్‌కు ప్రమోషన్ వచ్చినందుకు విద్యార్దులకుబోజనం ఏర్పటు చేశారన్నారు. రుచికరమైన మాంసాహార బోజనం ఆందించారాన్నరు. పాఠశాల హెచ్ఎం చలమారెడ్డి మట్లా డుతూ శ్యామ్ సుందర్ విద్యార్దుల పట్ల మమకారంతో తిదిబోజనం ఆందించడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమం లో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మస్తా నయ్య, పాఠశాల చైర్మన్ రాసాల నం సింహులు, బాస్కర్,మండల ఆద్యక్షుడు గోపినాద్, మస్తాన్‌బాబు సూర్యప్రకాష్ ,శివరాం వర్మ తదితరులుపాల్గోన్నారు.

## బి. కొత్తకోటలో లక్షలు విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా !

(మొదటి పేజీ తరువాయి)

కూడా కొన్ని ప్రభుత్వ, ప్రైవేటు భూముల కుంభకోణాల్లో చిక్కుకున్న ఓ ఇద్దరు తహసీల్దారులపై వేటు వేసిన దాఖలాలు కూడా ఉన్నాయి. వీటిపై అప్పట్లో మండల కేంద్రంలో చర్చినీయాంశంగా మారింది .కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములు కొందరు కబ్జా కోరల్లో నలిగిపోతున్న వాటి వైపు కన్నెత్తి కూడా చూడని అధికారులు అలసత్వానికి భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. తాజాగా బి. కొత్తకోట నగర పంచాయతీలోని పిటియం రోడ్ లో ఆలేటిపల్లి రోడ్డుకు ఎదురుగా ఉన్న మెయిన్ రోడ్ లో సర్వే నంబర్ 1861/3 లో ఓ వ్యక్తి లక్షలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసి రాత్రిలో జెసిబి పెట్టి పునాదులు తీసి నిర్మాణాలు చేపట్టారు. దీనిపై కొందరు స్థానికులు ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో స్థానిక విఆర్ఓ అక్కడికి వెళ్లి నిర్మాణాలు ఆపాలని చెప్పడంతో మీరు ఎవరికి చెప్పుకున్నా నిర్మాణం ఆపే ప్రసక్తే లేదని అవసరమైతే ఎంతవరకైనా వెళ్తామని నాకు రాజకీయ బలం ఉన్నదని తేల్చి చెప్పడంతో ఆ వీఆర్వో వెనక్కి వచ్చేయడం గమనార్హం.ఆ తరువాత ఆ వ్యక్తి ప్రభుత్వ భూమి లో యధా విధిగా నిర్మాణాలు చేపట్టడం విశేషం. ఈ విషయంపై తహసిల్దార్ ధనుంజయలుకు ఫోన్ చేయడంతో తహసిల్దార్ ఫోన్ ఎత్తకపోవడం చర్చనీయాసం అయింది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బి. కొత్తకోట మండలం లో కోట్ల విలువ చేసే భూములు ఎన్నో కబ్జా కారులో చిక్కుకు పోతున్నాయిని వాటిని కాపాడాలని పలువురు కోరుకుంటున్నారు.

## పాత కక్షలతోనే రేవంత్, అభిలాష్ హత్య

(మొదటి పేజీ తరువాయి)

గంగాధర్, రేవంత్‌లు గొడవ పడుతుండగా రాఘవ, అతని స్నేహితుడు ఖాదర్‌బాషాలు కత్తితో రేవంత్‌ను విచక్షణారహితంగా పొడవడంతో పాటు ఖాదర్ బాషా అతని తలపై రాయితో కొట్టడంతో రేవంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. రాఘవ, అతని స్నేహితుడు, గంగాదర్ రేవంత్‌ను చంపుతున్నాడని అభిలాష్ కాపాడుకునే క్రమంలో అతన్ని కూడా ముద్దాయిలు కత్తితో పొడవడంతో అభిలాష్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతన్ని 108 ద్వారా రిమ్స్‌కు తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యలో అభిలాష్ మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న కడప డీఎస్పీ, వన్‌టౌన్ సీఐ, వారి సిబ్బంది కేసు నమోదు చేసి సీసీ పుటేజీల ఆధారంగా ముద్దాయిలను అరెస్టు చేసేందు ఎస్పీ ఆదేశాల మేరకు తన పర్యవేక్షలో 2 బృందాలుగా ఏర్పడి వారిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. హత్యకు గురైన రేవంత్ గతంలో జులాయిగా తిరిగే వాడని, ఇతనిపై పలు పోలీసు స్టేషన్లలో కేసులు కూడా ఉన్నాయన్నారు. అయితే ఇతని స్నేహితుడైన అభిలాష్ ఇటీవల తన తల్లి మరణించడంతో తండ్రి ఉద్యోగం చేసుకుంటూ స్నేహితునితో కలిసి హత్యకు గురైనట్లు డీఎస్పీ తెలిపారు. ముద్దాయిలను అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన సీఐ ఎన్.వి.నాగరాజు, ఎస్సై పెద్ద ఓన్న, వారి సిబ్బందిని ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందించినట్లు డీఎస్పీ తెలిపారు. ముద్దాయిలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## జవహార్ రెడ్డి రాకకై ముద్దనూరులో ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ, జె.సి.లు

(మొదటి పేజీ తరువాయి)



పరిషత్‌ఉన్నత పాఠ శాల పూర్వ విద్యార్థి అయిన కారణంగా, ఇక్కడి ఉపాధ్యాయ విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలకనున్నారు. ఆయన రాక సందర్భంగా ఇక్కడి ఏర్పాట్లను పరిశీలిం చేందుకు పలువురు జిల్లా స్థాయి అధికారులు ఇక్కడికి విచ్చేశారు. జమ్మలమడు గు ఆర్డీవో శ్రీనివాసులు, సర్వ శిక్ష అభియాన్, పిడి ప్రభాకర్ రెడ్డి ఏపీ ఈ డబ్ల్యూ ఐడిసి ఈ.ఈ కరుణాకర్ రెడ్డి జమ్మలమడుగు డిఎస్పి నాగరాజు తదితర జిల్లా స్థాయి అధికారులు ఇక్కడికి విచ్చేసి, ఏర్పాట్లు చూడడం జరిగింది .ఇక్కడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాట్లతో ముస్తాబ్ అయి ఉంది. రాష్ట్ర ప్రభుత్వ కార్య దర్శి జవహార్ రెడ్డి ఇక్కడికి రావడం పై పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు, ముద్దనూరు అభివృద్ధికి ఆయన చేసిన సేవలపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## యువనేత లోకేష్‌వెంట నడిచిన పంచాయితీచాంబర్ ఉపాధ్యక్షులు

కలికిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌ని ర్వహిస్తున్న యువగళం పాదయా త్రలో గురువారం రాష్ట్ర పంచాయితీ చాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య పంచాయితీచాంబర్‌సభ్యులు యువనేత వెంట నడిచి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. యువనేత నారా లోకేష్ గురువారం పలమనేరు నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని జిల్లాల నుంచి పలువురి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## నేడే కలికిరి మండల ఉపాధ్యక్షుని ఎన్నిక

కలికిరి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

కలికిరి ఎంపిడిఓ కార్యాలయంలో ఈనెల 3న శుక్రవారం మండల ఉపాధ్యక్షులు-2 ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ గంగయ్య తెలిపారు. ఇది వరకే మండల ఉపాధ్యక్షులు-2 ఎన్నికల రెండు పర్యాయాలు వాయిదా పడడం జరిగింది. దీంతో ప్రభుత్వం ఈనెల 3న ఉపాధ్యక్షుల ఎన్నికలు నిర్వహించాలని నోటిఫికేషన్ వెలువడడంతో ఈ ఎన్నికలు నిర్వహించేందుకు ఎంపిడిఓ సర్వం సిద్ధం చేశారు. మండలంలో 13మంది ఎంపిటిసిలు కలరు. వారిలో 12మంది వైసిపికి చెందిన వారే కాగా, ఒక టిడిపి మర్రికుంటపల్లె ఎంపిటిసి ఉన్నారు. ఉపాధ్యక్షులు-2 ఎవరు ఎన్నిక అవుతారన్నది శుక్రవారం తేలనున్నది.

## కొత్త టాక్స్ రెజీమ్ విదానంలో పాత రెజీమ్ మినహాయింపులకు కూడా అవకాశం కల్పించాలి

### ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి02 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం నిన్న ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వేతన జీవులకి సంబంధించిన నూతన టాక్స్ రెజీమ్ విధానంలో పాత టాక్స్ రెజీమ్ కు చెందిన పన్ను మినహాయింపులకు కూడా అవకాశం కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి ఒక ప్రకటనలో కేంద్రప్రభుత్వాన్ని కోరారు. పాత టాక్స్ రెజీమ్ పన్ను మినహాయింపులైన హెచ్ఆర్ఏ, సిపియస్, 80సి, 80డి, గృహ నిర్మాణ లోన్ వడ్డీ మొ.గు వాటిని నూతన టాక్స్ విధానంలో చేర్చాలని కోరారు. అలాగే యన్.పి.యస్ ను రద్దు చేసి దేశవ్యాప్తంగా పాత పెన్షనును అమలుపరిచేలా బడ్జెట్ సమావేశాలలో కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఒంటేరు డిమాండ్ చేసారు.ఇప్పటికే ఆరేడు రాష్ట్రాలు పాతపెన్షన్ అమలు దిశగా నిర్ణయం తీసుకున్నాయని మీరు యన్పియస్ రద్దుకు చర్యలు తీసుకుంటే మిగతా రాష్ట్రాలు కూడా స్వేచ్ఛగా పాత పెన్షన్‌ని పునరుద్దరించడానికి ముందుకొస్తాయని తెలియచేసారు.

## సామాన్యులకు ఉపయోగపడని బడ్జెట్

రామాపురం.ఫిబ్రవరి02 ప్రభాతవార్త

కేంద్రం ప్రవేశబెట్టిన బడ్జెట్‌లో సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఎటువంటి మేలు జరగదని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైఖ్య జిల్లా నాయకురాలు మర్రి సుమిత్ర అన్నారు. ఈ సందర్బంగా ఆమె గురువారం విలేకరులతో మాట్లాడుతూ శిశు సంక్షేమ శాఖకు నిధులు తగ్గించడం అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి సంబందించి నిధులు తగ్గించడం సామాన్య ప్రజలపై కేంద్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ది ఉందో అర్ధమవుతోందన్నారు. ఇప్పటికే కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసే బిజెపి ప్రభుత్వం విధానాలకు ఈ బడ్జెట్ అద్దం పట్టినట్లు ఉందని అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

**పేరు మార్పు ప్రకటన**

మదనపల్లె పట్టణంలోని అగర్తవీధి డోర్‌నెంబర్ 12-215-ఏలో నివాసం ఉన్న షాజియా షేక్ అబ్దుల్‌ఖాదర్ అను నేను ఆధార్‌కార్డు ప్రకారం నా పేరును షేక్ షాజియా, తండ్రి:షేక్ అబ్దుల్‌ఖాదర్‌గా మార్చుకోవడం జరిగింది. ఈ రోజు నుంచి నాపేరు షేక్ షాజియాగా గుర్తించాలని మనవి.

# గురుకులంలో విద్యార్థులు అదృశ్యం

(మొదటి పేజీ తరువాయి)



విద్యార్థులు అదృశ్యం మైన సమాచారం విద్యార్థుల తల్లిదండ్రులు కు చేండంతో తల్లిదండ్రులు వివిధప్రాంతాల నుంచి ఆందోళనగా గురుకుల పాఠశాలకు చేరుకోవడం కనిపించింది. మదనపల్లి ఆర్డీఓ మురళి, డిఎస్పీ కేశప్పలు కూడా గురుకుల కళాశాలకు చేరుకొని సంఘటన పై వివరాలు ఆరాతీస్తూ గాలింపు చర్యలను మరింత వేగవంతం చేశారు. అయితే అదృశ్యమైన ఒక విద్యార్థి నుంచి కళాశాల ఓ అధ్యాపకుడికి ఫోన్ కాల్ వచ్చింది . ఆ ఫోన్ ఎక్కడ నుంచి వచ్చిందని బి.కొత్తకోట పోలీస్‌లు సాంకేతిక పరిజ్ఞానంతో కనుగొన్నారు. బి.కొత్తకోట - బెంగళూరు మార్గంలో పెట్రోల్ బంకు దగ్గర ఉన్నట్లు గుర్తించారు. పోలీస్‌లు, అధికారులు హుటాహుటిన అక్కడకు చేరుకోని విద్యారులందరిని ఇచర్‌లో ఎక్కించుకొని గురుకులపాఠశాలకు తరలించారు. గురుకుల విద్యార్థులు మధ్యాహ్నం భోజనం తరువాత పాఠశాల ప్రహరీగోడ దూకి వెళ్లిపోయి పొలాల మధ్యా నడుచుకుంటూ వెళ్లి బి.కొత్తకోట శివారు ప్రాంతంలోని బెంగళూరు మార్గంలోకి చేరుకున్నారు. విద్యార్థులు పాఠశాల వదిలి వెళ్లిపోవడంపై ఆరాతీస్తున్నారు. 30 మంది విద్యార్థులు మూకుమ్మడిగా అదృశ్యం కావడానికి కారణాలు ఏమిటనేదానిపై మదనపల్లి ఆర్డీఓ మురళి, డిఎస్పీ కేశప్పలు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మదనపల్లి ఆర్డీఓ మురళి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలతోనే విద్యార్థులు బైటకు వెళ్లిపోయినట్లు ప్రాధమికంగా తెలిసిందని పూర్తి స్థాయిలో విచారణ చేస్తామని తెలిపారు.



## దొడ్డి దారిన ఇసుక విక్రయాలు

పెద్దమండ్యం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



జగన్‌కాలనీఇండ్ల నిర్మాణానికి లబ్దిదారులకు బయట ఇసుకను అధిక ధరలు వెచ్చించి కొనలేరనే ఉద్దేశంతో ప్రభుత్వం మండల కేంద్రంలో ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేసింది. బెన్‌ఫిషరీలకు మాత్రమే టోకన్‌పై ఇసుకను కేవలంరూ. 860కి పంపిణీ చేస్తూ ఆడబ్బును వారి అకౌంట్ల ద్వారా బిల్లులో జమ చేసుకుంటుంది. అయితే దీన్ని ఆసరాగా తీసుకుని నాయకుల అండదండలతో టోకన్ తీసుకుని ప్రైవేటు వ్యక్తులకు రూ.2500 కు అమ్ముకుంటూ లబ్దిదారులు, నాయకులు లబ్ది పొందుతున్నట్లు ఆరోపణలు వెల్లువేత్తుతున్నాయి. ఈవిషయంపై ఇంజనీర్ అసిస్టెంట్ సందీప్‌ను వివరణ కోరగా ఈ విషయం మా దృష్టికి వచ్చిందని అయితే మావద్ద లబ్దిదారులకు మాత్రమే టోకన్లు ఇస్తున్నామని తెలి పారు. అయితే బేన్‌ఫిషరీలతో కొందరు వైసీపి నాయకుల ప్రోద్బలంతోనే అవకతవకలకు పాల్పడుతూ చెరి సగం అంటూ ఆదాయం పొందుతున్నారని సమాచారం. ఈ విషయంపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం వుంది.

## జిల్లా కబడ్డీ ఛాంపియన్లుగా కలిచెర్ల విద్యార్థులు

పెద్దమండ్యం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



జిల్లా కబడ్డీ ఛాంపియన్ షిప్-23 విజేతలుగా కలిచెర్ల జడ్పీ ఉన్నత పాఠశాల బాలికల జట్టు విజేతగా నిలిచినట్లు హెచ్‌ఎం భారతి అన్నారు. రాయచోటి జూనియర్ కళాశాల మైదానంలో జనవరి3నుండి మూడురోజులపాటు జరిగిన పోటీల్లో మండలంలోని కలిచెర్ల జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు విజేతగా నిలవడం ఆనందంగా ఉందని స్థానికులు,తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రశంసించారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

మదనపల్లె, ఫిబ్రవరి 2 ప్రబాతవార్త :



ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ద్వేయమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. గురువారం పట్టణంలోని 32వ వార్డులో రెండవరోజు గడప గపడకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా నవరత్నాల బుక్‌లెట్‌ను పథకాలు పొందుతున్న ప్రతి గడపకు వెళ్లి లబ్దిదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రజలు విన్నవించిన సమస్యలను పరిష్కార నిమిత్తం అక్కడిక్కడే అధికారులను ఆదేశిం చడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ తట్టి శ్రీని వాసులురెడ్డి, కౌన్సిలర్లు మేస్త్రీ శ్రీనివాసులు, ఎస్‌వి. రమణ, ఆర్‌వి.శివారెడ్డి, శారదారెడ్డి, కరీముల్లా, ఎస్‌వి.రమణ, నాయకులు సదాశివరెడ్డి, మున్సిపల్ ఏఈ స్నేహప్రియ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రకు మైనార్టీ నాయకులు సంఘీభావం

మదనపల్లె, ఫిబ్రవరి 2 ప్రబాతవార్త :



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపడుతున్న పాదయాత్రలో మదనపల్లె మైనార్టీ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్‌ఎ. మస్తాన్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు లోకేష్ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్‌కు ఎస్‌ఎ.మస్తాన్ షిర్డిసాయిబాబ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రతో పార్టీ మరింత బలపడుతుందన్నారు. వచ్చే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మైనార్టీనాయకులు ఖాదర్‌ఖాన్, బాబ్‌జాన్, జిలానిబాషా, సుధాకర్ పాల్గొన్నారు.

## నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్ : టిడిపి

మదనపల్లె, ఫిబ్రవరి 2 ప్రబాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశపరిచిందని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ ఎద్దేవా చేశారు. గురువారం నిమ్మనపల్లె సర్కిల్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూసిన బడ్జెట్‌లో రాష్ట్ర రాజధానికి నిధులు ఇవ్వడంలో మొండిచేయి చూపారని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నామమాత్రంగా కూడి నిధులు విడుదల చేయకుండా అటకెక్కించారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలే తగిన బుద్దిచెప్పే సమయం దగ్గరలో ఉందన్నారు. కార్య క్రమంలో నాయకులు ప్రభాకర్, విజయమ్మ, రెడ్డెప్ప, అనీల్, నిర్మల పాల్గొన్నారు.

## క్రై, పోర్డ్ సంస్థల ఆధ్వర్యంలో సైన్స్‌ఫెయిర్ మేళా

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



పిల్లల్లో సృజనాత్మకతను పెంచేందుకే సైన్స్‌ పెయిర్‌లు దోహదపడుతాయని పోర్డుసంస్థ డైరెకటర్ లలితమ్మ అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం మండలస్థాయి సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. ఇందులో పలు పాఠశాలలనుంచి వచ్చిన 112మంది విద్యార్థులు హాజ రయ్యారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న సంస్థ డైరెక్టర్ లలితమ్మ మాట్లాడుతూ క్రై, బెంగుళూరు వారి సహకారంతో పోర్డ్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికి తీయడానికి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిడిపిఓ సుజాత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచి ఇలాంటి సైన్స్, టెక్నాలజీలపై ఆసక్తి కనపరచి వాటిలో ఉత్సాహంగా పాల్గొనాలని తెలిపారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతి కనపరచిన ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్తి గులాం రసూల్‌ఖాన్ మొదటి బహుమతి దక్కించుకొన్నారు. రెండవ బహుమతి ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థిని, మూడవ బహుమతి నెహ్రుమున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థిని దక్కించుకొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు పద్మావతి, వివిద పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమస్యలు పోరాటానికి సంఘం ముందుంటుంది

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆపస్ ఉపాధ్యాయ సంఘం ముందుంటుందని ఆపస్ సంఘ ప్రధాన కార్యదర్శి నరసింహులు పేర్కొన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1982లో ఏర్పాటు అయిన ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారంలోనూ ఉద్యోగ సమస్యలు పరిష్కారం కోసం ముందుంటుందన్నారు. దేశ సమగ్రతను కాపా డుతూ తన వంతు పాత్ర నిర్మిస్తుందని ఆయన అన్నారు. అఖిల భారత స్థాయి లో ఏవీఎస్ ఆర్‌ఎంఎస్ అనుబంధ సంస్థగా పని చేస్తూ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నదని ఆయన అన్నారు. కార్యక్రమంలో మీడియా కన్వీనర్ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యుడు నరసింహులు, మండల ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, కోశాధికారి మల్లయ్య, కార్యదర్శి సాయిచరణ్ యాదవ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపాలి : ఎంఇఒ

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



ఉపాధ్యాయులు దగ్గరుండి శ్రద్ధతో విద్యార్థులకు చదువు చెప్పించగలిగితే ఏ సమాధానం అయినా పిల్లలు అవపోసన పట్టగలరని ఎంఈవో త్యాగరాజు ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన గురువారం మండలంలోని గోపిదిన్నె పంచాయతీ ఉప్పులూరు వాండ్లపల్లి, దళితవాడ, కొత్తపల్లి పాఠశాలల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముఖాముఖి ప్రశ్నలు అడుగగా విద్యార్థులు గుక్కతిప్పకుండా సమాధానాలు ఇవ్వడంతో ఎంఈవో ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మధ్యాహ్న భోజనం నాడునేడు పనులను సైతం తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సీఆర్‌పీ సుధాకర్, ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## హోమస్‌పేటలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



టిడిపి రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని పదవ వార్డు హైూమస్ పేటలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి గురువారం పాల్గొన్నారు ఈ సందర్భంగా వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమంపై ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడవాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు తప్పనిసరి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, రబ్బాచరణ్, పల్లారాజు, పల్లా అంజి బాబు, అల్లా సాయిరాం, అంజి, వెలవలి పద్మనాభరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్, మస్తాన్ గోలే, ఆంజనేయులు, పి మధు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం... ఇద్దరి అరెస్టు

బి. కొత్తకోట ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



కర్ణాటక నుంచి కారులో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసు కుని మదనపల్లె కు చెందిన ఇద్దరుయువకులను అరెస్టు చేసినట్లు మదనపల్లె రూరల్ సీఐ శివాంజనేయులు, బి. కొత్తకోట ఎస్‌ఐ రామమోహన్ తెలిపారు. మండలంలోని నాయన భావి - మొటుకు మార్గంలో గురువారం వాహనాలు తనిఖీ చేస్తుండగా కర్నాటక వైపు నుంచి ఒక కారు వేగంగా వచ్చింది. కారును తనిఖీ చేయగా కర్ణాటక మద్యం బయట పడింది. కారుతో సహా కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషనుకు తరలించారు. కర్ణాటక మద్యాన్ని కారులో అక్రమంగా తరలిస్తున్న మదనపల్లి పట్టణం నీరుగట్టు వారి పల్లిలోని కుమ్మర వీధికి చెందిన ఎర్రి నరేంద్ర సి మంజునాథ్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు మదనపల్లె రూరల్ సీఐ సీఐ శివాంజనేయులు తెలిపారు. నిందితుల నుంచి రూ. 40 వేలు విలువైన 384 టెట్రా మద్యం ప్యాకెట్లతో పాటు రూ.4 లక్షలు విలువైన కారును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రకటనలకే పరిమితమైన బేటీ బచావో.. బేటీ పడావో

కమలాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బేటీ బచావో.. బేటీ పడావో పథకం ప్రకటనలకే పరిమితమని టిడిపి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్‌లు అన్నారు. గురువారం వారు తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ముస్లింల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని బడ్జెట్‌లో మైనార్టీల విద్యా పథకానికి, మదరసాల అభివృద్ధికి భారీగా కోత విధించా రన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో నిరుపేద ముస్లింలు హజ్ యాత్రకు దూరం చేసే పరిస్థితి. కార్య క్రమంలో నాయకులు టీఎన్‌టీయూసీ జిల్లా అధికార ప్రతినిధి దేశంరెడ్డి, తెదేపా యువత నాయకులు మస్తాన్, ఐటీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహా, చంద్రశేఖర్ రెడ్డి, పెద్ద రాజా పాల్గొన్నారు.

## వైభవంగా భీష్మ ఏకాదశి, శ్రీవిష్ణు సహస్త్రనామ జయంతి

కమలాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



మాఘ శుక్ల ఏకాదశి భీష్మ ఏకాదశి, శ్రీవిష్ణు సహస్ర నామం భీష్మపితా మహుడు పాండవులకు చేసిన మహోపదేశం భారత సంగ్రామం పూర్తి అయిన తరువాత మాంధ్యాతి భగవాన్ భీష్మ తపోమేదనం మన: అని చెప్పి పాండవులను భీష్ముడి దగ్గరకు తీసుకెళ్లాడు. భీష్ముడితో పాండవులకు విష్ణు సహస్త్రమాలు చెప్పిస్తాడు అని ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్యసాయినాథ్‌శర్మ తెలిపారు. భీష్మ ఏకాదశి సందర్భంగా బుధవారం సాయం త్రం ఆరు గంటలకు శ్రీమహాలక్ష్మీ సమేత మోక్ష నారాయణ స్వామి వార్ల గ్రామో త్సవం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు.

## విశ్వశాంతికి ప్రతి ఒక్కరు పోరాడాలి

వేంపల్లె, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :



విశ్వశాంతికి ప్రతి ఒక్కరు పోరాడాల్సిన అవసరం ఉందని ప్రజా పిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నిర్వాహకురాలు విజయ, త్రివేణి, సౌమ్య పేర్కొన్నారు. గురువారం 87వ త్రిమూర్తి శివ జయంతి సందర్భంగా 87 మోటారు బైకులతో వేంపల్లె పట్టణ పురవీధులలో ఓంశాంతి జెండాలు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఓంశాంతి భవనంలో ముందస్తు శివరాత్రి వేడుకలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వడ్లకుంట రాజారావు హాజరయ్యారు. అనంతరం ఓంశాంతి నిర్వాహకులతో కలిసి వారు జెండా ఆవిష్కరించి ద్వీప ప్రజ్వలన చేశారు. కేకు కత్తిరించి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో రాయచోటి ఓంశాంతి నిర్వాహకురాలు హారతి, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

## కరాటేలో వేంపల్లె విద్యార్థుల ప్రతిభ



వేంపల్లె, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :

వేంపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో జెన్ షిటో, కరాటేలో శిక్షణ తీసు కున్న విద్యార్థులు కర్నూలులో నిర్వహించిన ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్‌లో పతకాలు సాధించారు. వేంపల్లెకు చెందిన ఎస్‌ఎండి ఆహిల్, ఎం. మేఘన, ఎం.అనుఏంజల్, బి.నవ్యతేజలు బంగారు పతకాలు సాధించారు. బి.భారతి వెండి పతకం సాధించింది.

## దశదిన కార్యక్రమంలో రమేష్‌కుమార్‌రెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం.ఫిబ్రవరి02 ప్రభాతవార్త



గురువారం మద్యాహ్నం నియోజక వర్గంలోని చిన్నమండెం మండలం వండాడి గ్రామం కదిరి వాండ్లపల్లిలో బోర్‌వెల్స్ వాసు దశ దిన కార్యక్రమంలో రాయచోటి టీడిపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలు పాల్గొని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మల్లు నరసారెడ్డి, రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, గన్‌మెన్‌రాజు, బడుగు వాసుదేవుడు పాల్గొన్నారు.

## కుంచపు వెంకటస్వామి భౌతికాయానికి నివాళి

సంబేపల్లి.ఫిబ్రవరి02 ప్రభాతవార్త



మండల పరిధిలోని నారాయణరెడ్డి పల్లి గ్రామం కొండావాండ్లపల్లికి చెందిన కుంచపు వెంకటసా వ్మి మృతి చెందడంతో స్థానిక నాయకులు ద్వారా తెలుసు కుని ఆయన బౌతికాయానికి గురువారం రాయ చోటి టిడిపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్ కుమార్ రెడ్డి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రమేష్‌కుమార్‌రెడ్డితో పాటు ప్రదీప్ రెడ్డి, రాజారెడ్డి, వినోద్‌రెడ్డి పాల్గొన్నారు.

## యువతకు కెరీర్ గైడెన్స్‌పై ముందు ఉండాలి

### - జిల్లా ఉపాధి కల్పనాధికారిని దీప్తి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



యువత కెరీర్ గైడెన్స్‌పై ముందు చూపు కలిగి ఉండాలని భవిష్యత్తు కోసం ముందు నుంచే ప్రణాళికలు వేసుకొని సిద్ధంగా ఉండాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి దీప్తి అన్నారు. నెహ్రూ యువ కేంద్ర, నోబుల్ సేవా సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సును స్థానిక వివేకానంద డిగ్రీ కాలేజీలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ యువత కెరీర్ గైడెన్స్‌పై సరైన పద్ధతులను ఎంచుకోవాలని చెప్పారు. వైవీయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో పరుగెడాలంటే కెరీర్‌పై చదువుకుంటున్న రోజుల నుంచి ఆలోచనలు కలిగి ఉండాలని ఆయన అన్నారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి మణికంఠ, వివేకానంద డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ మనోహర్‌రెడ్డి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. యువజన సర్వీసుల శాఖ స్టెప్ కార్యాలయం నుంచి పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై ముద్రించిన కరపత్రాలను విద్యార్థులకు అంద జేశారు. కార్యక్రమంలో నోబుల్ సేవా సంస్థ వ్యవస్థాపకులు వెంకట సుబ్బయ్య, ప్రేమ్‌కుమార్, కిరణ్, గంగిరెడ్డి, స్టెప్ సిబ్బంది అబ్బాస్, పాల్గుణకుమార్, నాగయ్య, వివేకానంద డిగ్రీ కళాశాల యువతులు, ఎన్‌వైకే సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## హత్యకేసులో నిందితునికి జీవితఖైదు

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



మహిళ హత్యకేసులో నిందితునికి జీవిత ఖైదు విధిస్తూ ఏడిజే భాస్కర్‌రావు గురువారం తీర్పునిచ్చారు. సిఐ గంగిరెడ్డి కథనం మేరకు పుంగనూరు మండలం నెక్కుంది పంచాయితీ మొరుంపల్లెకు చెందిన కలగటూరి నారాయణ వ్యవసాయ చేస్తుండేవాడు. అదే గ్రామానికి చెందిన పార్వతమ్మతో వివాహేతర సంబందం పెట్టుకొన్నాడు. పార్వతమ్మ ఆస్థిని అమ్మేసి డబ్బులు వాడేయడంతో ఆ డబ్బుల విషయంపై తరచూ వీరి మద్య గొడవలు జరుగుతుండేవి. ఈనేపథ్యంలో 2015 డిసెంబర్‌లో గొడవ జరిగింది. దీంతో ఆవేశానికి గురైన నారాయణ సుత్తితో పార్వతమ్మ తలపై మోది హత్య చేశాడు. అప్పటి సిఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు పూర్వపరాలు విచారించిన అనంతరం నేరం రుజువు కావడంతో నారాయణకు జీవితఖైదు, వెయ్యి రుపాయలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించకపోతే మూడు నెలలు అదనపు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం పుంగనూరు పోలీసులు నిందితున్ని స్థానిక సబ్‌జైలుకు తరలించారు.

## చాందినీబండ్లకు అనుమతి తప్పనిసరి

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలం సిటిఎంలో ఉన్న శ్రీనలవీరగంగాభవానీ అమ్మవారి జాతర ఈనెల 7, 8తేదీల్లో నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో 7న రాత్రి తిరుణాల, 8న పగల తిరుణాల జరిగేలా ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ సందర్భంగా గురువారం తాలూకా సిఐ మాట్లాడుతూ చాందినీబండ్లు కట్టే నిర్వాహకులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎలాంటి అనుమతులు లేని బండ్లు కడితే సీజ్ చేసి నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అంతేకాకుండా జాతరలో మద్యం సేవించి, అల్లర్లు, గొడవలు, అశ్లీల నృత్యాలు, డ్యాన్సులు వంటి చేపడితే అటువంటివారిపై కేసులు పెడుతామన్నారు. ఈ ఆకార్యక్రమంలో ఎస్‌ఐలు చంద్రశేఖర్, సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణ

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:

ఉచిత కంప్యూటర్ శిక్షణ అందిం చడం మంచి పరిణామమని వైకాపా నాయకులు డా.సొహైల్ అహ్మద్, సీఎస్‌పీ సుబ్రమణ్యం, డైరెక్టర్ టీపీ వెంకట సుబ్బమ్మ అన్నారు. శుక్రవారం కడప మాసాపేట మాచుపల్లి బస్టాండు వద్ద రక్షణ అధ్యక్షులు పల్లెకొండు సంపత్‌కుమార్, సీజేపీ అధ్యక్షులు అశ్వర్ద్‌రెడ్డి, చైతల్యల ఆధ్వర్యంలో కంప్యూటర్ ప్రాథమిక అంశాలపై విద్యార్థులకు, యువకులకు ఉచిత శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎంజీ దిశ ద్వారా 14 నుంచి 60 సంవత్సరాల వయసు వారు కంప్యూటర్‌పై అవగాహన కలిగి ఈ పేమెంట్‌లపై అవగాహన శిక్షణ అందిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా సర్టిఫికెట్ కూడా అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ మహిళా అధ్యక్షురాలు తెలుగు పులి వెంకట సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి, ఉమమ్మ, జాషువా శ్యాంసన్, కనక మహాలక్ష్మి కరస్పాండెంట్ పాల్గొన్నారు.

## దస్తగిరికి సత్కారం

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



సినీరంగ రారాజు, నటరత్న స్వర్గీయ ఎన్టీ రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఎన్టీఆర్ అభిమాని దస్తగిరిని బుధవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర ఉపాధ్యక్షులు సుబ్బయ్య మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ సినీ రంగంలో రాముడుగా, కృష్ణుడుగా ఎన్నో పాత్రలను ఆయన పోషించి అందులో జీవించారన్నారు. ఆర్‌కె సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలలో దస్తగిరిని సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఉస్మాన్ ఖాన్, 22, 47వ డివిజన్ నాయకులు శ్రీనివాసులు, జనార్ధన్‌రెడ్డి, తెదేపా యువత నాయకులు రియాజ్, షేక్ రసూల్, అబ్దుల్, రాయల్ కరీముల్లా పాల్గొన్నారు.

## జగన్‌కాలనీ పనులు వేగవంతం చేయండి : ఎంపిడిఓ

పెద్దమండ్యం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మండలంలో జరుగుతున్న జగనన్న కాలనీ పనులను వేగవంతం చేయాలని ఎంపిడివో శ్రీధర్ అన్నారు. గురువారం మండలంలోని కార్యదర్శు లతో సమా వేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందుతున్నాయాలేదా విచారించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. పనులు పూర్తి అయిన ఇండ్లకు బిల్లులు తక్షణమే మంజూరు చేయాలన్నారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసేవిధంగా బెన్‌ఫిషరీలను సమాయత్తం చేయాలని అన్నారు. పనుల్లో జాప్యం జరిగితే క్షమించేది లేదని చట్టపరంగా వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ జనార్దన కార్యర్శులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



మైదుకూరు ఆర్టీసీ డిపోలో ఉద్యోగులపై వేధింపులు జరుగుతున్నాయని సమస్యలు కూడా పరిష్కరించాలని ఆర్టీసీ ఛైర్మన్ దృష్టికి రాష్ట్ర ఉపాధ్యక్షులు పివి.శివారెడ్డి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ఛైర్మన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రీజనల్ ప్రెసిడెంట్ నాగముని, రీజనల్ సెక్రటరీ సుధాకర్ పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో విద్యా రంగాన్ని విస్మరించడం బాధాకరం

### - పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యా రంగానికి 2.5శాతం నిధులు కేటాయించడం బాధాకరమని పీడీ ఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తు మొత్తం విద్యార్థులపై ఉంది. వారికి నాణ్యమైన విద్య అందించే విధంగా ఉపా ద్యాయ, అధ్యాపక, నియామకాలను చేపట్టాలి. బోధనేతర సిబ్బంది నియామకం చేపట్టాలి. పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రతి జిల్లాకు 2 నవోదయ పాఠశాలలు ప్రవేశపెట్టాలి. కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలి. ఉన్నత స్థాయి విద్య సంస్థలను ఏర్పాటు చేయాలి. కానీ బడ్జెట్‌లో కనీసం వాటి గురించి ఒక మాట లేదు. ఇప్పటికైనా ప్రభుత్వాలు విద్యా రంగంపై దృష్టి సారించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర నాయకులు సుభాషిణి, అనూష పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం లోని కామనూరు బొల్లవరం గ్రామాలలో గురువారం వ్యవసాయ సహాయ సంచాలకులు సురేష్ రెడ్డి పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా పంట నమోదులో భాగంగా సూపర్ చెక్ ప్రక్రియను చేపట్టారు పంట నమోదు జాబితాలోని వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివశంకర్ రెడ్డి వీఏఏ లు కమలి శివశంకర్, రైతులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా సంక్షేమం సమస్యలు తెలుసుకొని సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు గురువారం కొత్తపల్లె పంచాయతీ అమృత నగర్-2 పరిధిలో సర్పంచ్ కొని రెడ్డి శివ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను సంక్షేమ పథకాల అమలుతీరును ఆయన అడిగి తెలుసుకుంటున్నారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ, ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి, పంచాయతీ 18వ వార్డు మెంబర్ ముద్దా అరుణ కుమారి, ఎస్ లక్ష్మీనారాయణ రెడ్డి, మోషే, అచ్చుగట్ల బీబీజాన్, సుమలత స్వాతి తాటి లక్ష్మీదేవి, నంది రెడ్డి తిరుపాల్ రెడ్డి, కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, వాసు మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం

వేంపల్లె, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :



అన్నదానం మహాదానం అని ఏపీ సీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. ఇటీవల ఆయన సమీప బంధువు కె.బి.గణేషన్ స్వర్గస్థులయ్యారు. ఆయన పేరు మీద గురువారం వేంపల్లెలోని రాజీవ్‌నగర్ కాలనీలోని మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో తులసిరెడ్డి కుటుంబీకులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో తులసిరెడ్డితో పాటు ఆయన భార్య అలివేలమ్మ, కుమార్తె మాధురి రెడ్డి, కుసుమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు జీతాలు పెంచాలని సర్పంచి ఎంపీకి వినతి

పీలేరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్తః



ఆరుకాలం కష్టపడి పట్టణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ ల కషి , కష్టం ఎంతో ఉందని అటువంటి కార్మికులకు జీతాలు పెంపుతోపాటు ప్రభుత్వంలో విలీనం చేయాలని ఎంపీ మిథున్‌రెడ్డికి పీలేరు సర్పంచి డాక్టర్ హబీబ్ బాషా విజయవాడలో కలిసి వినతిపత్రం సమర్పించినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ మిథున్‌రెడ్డి పంచాయతీ కార్మికుల సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు సీఎంతో చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు దానితో పాటు ఏపీఐఐసీ భూములలో మరో విడత పేద ప్రజలకు ఇళ్లు లేని నిరుపేదలకు పట్టాలు పంపిణీ కార్యక్రమం త్వరితగతిన పూర్తిచేసేందుకు లబ్ధిదారులను ఎంపిక చేయడంతో పాటు త్వరితగతిన పనులు పూర్తిచేయాలని ఆయన ఆదేశించినట్లు సర్పంచి తెలిపారు. అదేవిధంగా పంచాయతీకి డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు, రోడ్లు తాగునీటి, మంచినీటి కోసం ప్రత్యేకంగా మేజర్ పంచాయతీకి నిధులు మంజూరు చేయించాలని కోరినట్లు సర్పంచి తెలిపారు. సమస్యలు అన్నింటిపైన సానుకూలంగా స్పందించిన ఎంపీ మిథున్‌రెడ్డి గత రెండు రోజులు క్రితం పీలేరు నియోజకవర్గ సర్పంచిల సంఘ అద్యక్షులు ఎన్నికైనందుకు సర్పంచి హబీబ్‌ను అభినందించినట్లు ఆయన తెలిపారు.

## సంచార పశువైద్య వాహనంపై ప్రదర్శన

చిట్వేలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో ఇంటివద్దకే సంచార పశువైద్యం డాక్టర్ వైఎస్ఆర్ 1962 వాహనంపై ప్రదర్శన నిర్వహించారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలోని జెర్సి పాలకేంద్రం పరిధిలో స్థానిక ఎడి కెడి వరప్రసాద్ అధ్యక్షతన రైల్వేకోడూరు వెటర్నటి డాక్టర్ భరత్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 1962 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేస్తే ఇంటివద్దకే వాహనం వచ్చి వైద్యం చేయడం అవసరమైతే పశువును డివిజన్ స్థాయి ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం త్వరితగతిన అందించడం ఈ వాహనం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఇదివరకు కోడూరు నియోజకవర్గ పరిధిలో ఒక వాహనం కేటాయించారని, తిరిగి రెండో విడతలో ఇంకో వాహనం కేటాయించడంతో స్థానికంగా చిట్వేలి మండలంలోనే ఈ వాహనం అందుబాటులో ఉండి రైతులకు ఉపయోగపడుతుందని అన్నారు. ఒక డాక్టరు కాంపౌండర్, డ్రైవర్ అందుబాటులో ఉంటారని, అవసరమైన ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారిని డాక్టర్ భువనేశ్వరి, జెర్సి మేనేజర్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ముంగిట్లో ప్రజా వైద్యం

ధ్వజారెడ్డి, తోట శివసాయిలు

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రానున్న రోజుల్లో నిరుపేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని ఇంటింటికి ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టారని అందుకు నిదర్శనంగా విలేజ్ క్లీనిక్‌లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేయనున్నారని రైల్వేకోడూరు ఉప మంలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిలు అన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదలను ఆరోగ్యవంతులుగా చేసేందుకు విలేజ్ క్లీనిక్‌ను ఏర్పాటు చేశారని, ప్రతిఒక్క వైద్యాన్ని అందుకు సంబంధించిన మందులను ఏర్పాటు చేసేందుకు గొప్ప ప్రణాళికను సిద్ధం చేశారని వారు అన్నారు. గతంలో తూతూ మాటలు చెప్పే ప్రభుత్వాలు కావని, ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేసేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విలేజ్ క్లీనిక్‌ను ఏర్పాటు చేయబోతున్నారని వారు అన్నారు. దేశ చరిత్రలో విలేజ్ క్లీనిక్‌లను ఏర్పాటు చేసి పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రిని ఇంటికి పెద్ద కొడుకుగా రాష్ట్ర ప్రజలు కొనియాడబడుతున్నారని అన్నారు. గతంలో తాగునీటి కోసం ఎన్నో అవస్థలు పడుతున్న తరుణంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్ధేశ్యంతో ఉచిత మినరల్ వాటర్‌ను అన్ని ప్రాంతాల్లో అందజేస్తున్నారని ధ్వజారెడ్డి, తోట శివసాయిలు అన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి దళిత బడుగు బలహీనవర్గాల ఆరోగ్యానికి శ్రీకారం త్వరలోనే చుట్టనున్నట్లు ధ్వజారెడ్డి, తోట శివసాయిలు అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రాజు, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దార్ల చంద్రశేఖర్, కొప్పల శంకరయ్య, వైఎస్ కరిముల్లా, మల్లు క్రిష్ణారెడ్డి, దొంపిరెడ్డి రాజారెడ్డి, రమణారెడ్డి, బిసి విజిలెన్స్ మానటరింగ్ బత్తల సుబ్రమణ్యం, ఉప్పరపల్లె వైసిపి నాయకులు ఆనాల చెంగల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారకరత్న సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలి

–హరిహరాదుల దేవస్థానంలో 108 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు

వీరబల్లి.ఫిబ్రవరి02 ప్రభాతవార్త



నందమూరి తారకరత్న సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని గురువారం సాయంత్రం వీరబల్లి మండల కేంద్రంలోని హరిహరాదుల దేవస్థానంలో పూజారులచే ప్రత్యేక పూజలు చేయించారు. అలాగే 108 టెంకాయలు కొట్టి ఆశీస్సులు అందించాలంటూ పార్థించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అద్యక్షుడు భానుగోపాల్‌రాజు, సీనియర్ నాయకులు సురేంద్రరెడ్డి మాట్లాడుతూ తారకరత్న దేవుని ఆశీస్సులతో ఆరోగ్యం మెరుగైందని, సంపూర్ణ ఆరోగ్యంవంతుడై తిరిగి యువగళం కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ, నందమూరి అభిమానులలో ఆనందం నింపుతారని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగసుబ్బయ్యనాయుడు, వై.శ్రీదర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేకోడూరు నియోజకవర్గ సమస్యలు బిజెపి దృష్టికి

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను కేంద్ర బిజెపి ప్రభుత్వానికి అందజేస్తున్నామని రైల్వేకోడూరు నియోజకవర్గ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు వాకచర్ల సుబ్బారావు, మాజీ మార్కెట్‌కమిటి ఛైర్మన్ జయప్రకాష్ నారాయణవర్మలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోడి ఆధ్వర్యంలో వైసిపి, కాంగ్రెస్‌పార్టీ పెండింగ్‌లో పెట్టిన సమస్యలపై వాటిని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే ఆ సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు. రానున్నది భారతీయ జనతాపార్టీ యుగమని వారు అన్నారు. కార్యక్రమంలో తోట లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డి రన్నర్స్‌గా గాలివీడు విద్యార్థులు

గాలివీడు.ఫిబ్రవరి02 ప్రభాతవార్త



జిల్లా స్థాయి కబడ్డి ఛాంపియన్‌షిప్ రన్నర్స్‌గా గాలివీడు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు నిలిచారని ప్రధానోపాధ్యాయులు బి.రెడ్డెన్న పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి ఐకె పాఠశాల నందు జరిగిన 2023 జిల్లా స్థాయి కబడి చాంఫియన్ షిప్‌లో తమ పాఠశాల విద్యార్థులు రన్నర్స్‌గా నిలవడం హర్షదాయకమన్నారు. ఈ సదంర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలు పట్ల ఆసక్తి పెంచుకుని జాతీయ స్థాయి పోటీల్లో రాణించి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, పిడి వెంకటేశ్వరనాయక్ ను ఉపాద్యాయ బృందం అభినందించారు.

## కేంద్ర రైల్వేమంత్రిని కలిసిన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :



కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి గురువారం ఢిల్లీలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వని వైష్ణవ్‌ను కలిసి కడప–బెంగళూరు మధ్య మార్పు చేసిన కొత్త అలైన్‌మెంట్‌ను త్వరగా అప్రూవ్ చేయాలని కోరారు. గతంలో 2021 జూన్‌లో ఈ సమస్యను ఏపీ చీఫ్ సెక్రెటరీ సమీర్‌శర్మ ద్వారా రైల్వేబోర్డు ఛైర్మన్ త్రిపాటి దృష్టికి తీసుకువచ్చామన్నారు. ఏపీ ప్రభుత్వం సిఫార్సు చేసిన కాపీని కూడా ఈ వినతికి జత చేసినట్లు ఎంపీ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గతంలో ఉన్న ఒరిజినల్ అలైన్‌మెంట్ ఎక్కువ దూరం, రెండు రాష్ట్రాల మధ్య భూసేకరణ సమస్యకు ఎక్కువ కాలం పాడుతుందని, మార్పు చేసిన ఈ కొత్త లైన్ ద్వారా తక్కువ దూరం, తక్కువ ఖర్చుతో పూర్తి చేయవచ్చని, దీన్ని త్వరగా ఆమోదించాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వ సాంస్కృతి, పర్యాటకమంత్రి కిషన్‌రెడ్డిని ఢిల్లీలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కలిసి గండికోట చారిత్రక ప్రాముఖ్యతను వివరించారు. టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ స్వదేశీదర్శన్ పథకం ద్వారా రూ.70 నుండి రూ.80కోట్లు మంజూరు చేయిస్తామన్నారు. దాల్ మ్రియా సిమెంట్ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి సీఎస్ఆర్ ద్వారా మరికొంత నిధులు కేటాయిస్తామన్నారు. అలాగే సిద్దవటం కోసం చారిత్రక ప్రాముఖ్యతను, భవిష్యత్తు తరాలకు తెలియజేసేందుకు సహకరించాలని కోరారు.

## ఆపస్ ఆవిర్బావ దినోత్సవం

రాయచోటి.ఫిబ్రవరి02 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహులు మాట్లాడుతూ 1982వ సంవత్సరంలో ఏర్పాటయిన ఆపస్ ఉపాధ్యాయులు సమస్యల పోరాటంలోనే కాకుండా విద్యార్థులలో ఉపాధ్యాయులలో జాతీయ భావాన్ని పెంపొందించి దేశ సమగ్రతను కాపాడుతూ తన వంతు పాత్ర నిర్వహిస్తున్నది, అఖిల భారత స్థాయిలో ఏబిఎస్ఆర్ఎం అనుబంద సంస్థగా పని చేస్తూ దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్నది. ఈ కార్యక్రమంలో రెడ్డి ప్రసాద్, లక్కిరెడ్డిపల్లి మండల అద్యక్షులు నాగులయ్య, జి.వి.రమణ, చంద్రశేఖర్, తదితర ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## నందలూరు రైల్వే సమస్యలు కేంద్రం దృష్టికి

బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు

నందలూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



నందలూరు మండలంలో గత రెండు రోజులుగా ఐకెపిఎస్ ఆధ్వర్యంలో రైళ్ల నిలుపుదల కోసం తలపెట్టిన సంతకాల సేకరణలో భాగంగా గురువారం ఉదయం స్థానిక జాతీయ రహదారిలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, రాష్ట్ర రాజకీయాల వ్యవహార సభ్యులు సాయిలోకేష్, రాష్ట్ర మైనార్టీ మోర్చ ఉపాధ్యక్షులు సబ్బీర్‌అహ్మద్‌లు తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా కుంపుణీపురంలోని వరాహ ఆంజనేయస్వామి గుడిలో పూజలు నిర్వహించి నందలూరు మండలానికి రైళ్ల సౌకర్యం ఇచ్చేందుకు తమవంతు సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించేందుకు సిద్ధమవుతున్నామని, ప్రజల్లో వస్తున్న ఈ చైతన్యాన్ని కేంద్రం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజల యొక్క అవసరాలు తీర్చేవిధంగా ముందుకు వెళతామని వారు అన్నారు. మండలంలో షబ్బీర్‌అహ్మద్, మస్తానయ్య, పలువురు మండలవాసులను తీసుకెళ్లి కేంద్ర రైల్వేమంత్రి అశ్విన్‌వైష్ణవి దృష్టికి తీసుకెళతామని, అలాగే రాజంపేట, ఓబులవారిపల్లె స్టేషన్లలో ప్రత్యేకంగా రైళ్లు నిలపాలని మేము కోరతామన్నారు. భారతీయజనతాపార్టీ కార్యవర్గ సమావేశంలో పై విషయాన్ని ఆమోదించి రాష్ట్రశాఖ ద్వారా కేంద్రానికి సమస్య పరిష్కరించేదిశగా ముందుకెళతామన్నారు. రాష్ట్రంలో అధికారపార్టీలో ఉన్న ఎంపి, ఎమ్మెల్యేలు మండల అభివృద్ధి కొరకు ఎంతమాత్రం పట్టించుకోవడంలేదని వారు దుయ్యబట్టారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, ఐకెపిఎస్ నాయకులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో జ్యోతిబాపూలే విద్యార్థుల విజయకేతనం

నందలూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



మహాత్మా .జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ, గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో సింహాచలంలో జనవరి 29 నుంచి 31 వరకు జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో నందలూరు క్యాంపునందు పాల్గొన్న కడప జిల్లా విద్యార్థులు వారి ప్రతిభను చాటారని కడపజిల్లా కన్వీనర్ బి.మౌనిక తెలిపారు. క్రీడా పోటీల్లో బాలికల విభాగంలో చెస్ నందు లత ప్రథమ బహుమతి సాధించగా కబడ్డీ, వాలీబాల్‌లో రన్నర్‌లుగా నిలిచారని, అలాగే బాలుర విభాగంలో సుబ్బరాయుడు ప్రథమ బహుమతి, చరణ్ 2వ బహుమతి సాధించగా హ్యాండ్‌బాల్ రన్నర్‌గా నిలిచారు. కళాశాల ప్రిన్సిపల్, కన్వీనర్ ఈ విజయాలను పురస్కరించుకొని వ్యాయామ ఉపాధ్యాయురాలు సునీతను, విద్యార్థినులతో సంబరాలు జరిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:



కొత్తపల్లి క్రాస్ నుంచి ప్రొద్దుటూరు వెళ్తున్న సుమారు వంద మీటర్ల దూరంలో గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ప్రొద్దుటూరు రూరల్ ఎస్సై తెలిపారు. ఆయన వివరాల మేరకు మృతుడి ఆచూకీ తెలియరాలేదని పెయింట్ వేసే సమయంలో ధరించే ప్యాంట్ ధరించి ఉన్నాడన్నారు. ఆచూకీ తెలిసిన వారు 9121100598, 9121100599 నంబర్లను సంప్రదించాలన్నారు.

## భూ కబ్జాలకు కేరాఫ్‌గా రాయచోటి

–అధికార పార్టీ నేతలకు తొత్తులుగా అధికార యంత్రాంగం

–మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి.ఫిబ్రవరి02 ప్రభాతవార్త



అసైన్మెంట్ కమిటి పేరు చెబుతూ పేదలకు భూ పంపిణీ పేరుతో వైసిపి ప్రభుత్వం భూదందాకు తెరలేపిందని రాయచోటినియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. గురవారం ఆయన టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా భూకబ్జాలు ఈ మద్యకాలంలో పెరిగిపోయయన్నారు. కలెక్టరేట్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలోనే 15 ఎకరాలు భూమిని వైసిపి నాయకులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న సంఘటనను మనం చూశామన్నారు. ఈ సంఘటనపై అధికార పార్టీ నాయకులు వారితో మాకు ఎటువంటి సంబందం లేదంటూ ప్రకటనలు ఇచ్చారని, అధికారులు కూడా వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని చెప్పి ఇంతవరకు ఏ ఒక్కరిని అరెస్ట్ చేసిన పాపాన పోలేదన్నారు. ఈ కబ్జా సంఘటనలు మరొక మందే అన్ని నియోజకవర్గాల్లో వైసిపి నేతలకు భూములను చేసే ప్రక్రియలో భాగంగా పేదలకు భూ పంపిణీ పేరుతో ఈ ప్రభుత్వం రంగం సిద్దం చేసిందన్నారు. వైసిపి నేతలు ప్రభుత్వ భూములను ఆక్రమించి దొంగ డికేటి పట్టాలు సృష్టించి కోట్లాది రూపాయలు విలువచేసే వేలాది ఎకరాలను ఆన్‌లైన్ చేసుకుని పెద్ద ఎత్తున బ్యాంక్‌లలో రుణాలు పొందిన దాఖలాలు కూడా మనం చూస్తున్నామన్నారు. రేషన్ కార్డులను మార్చుకుని తమకు భూమి లేదంటూ వందల ఎకరాలు భూములు ఉన్నవారు కూడా నేడు భూపట్టాలు తీసుకునేందుకు అక్రమ మార్గంలో పయనిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు భూమిలేని నిరుపేదలకు భూమి పట్టాలు ఇవ్వడం జరిగిందని ప్రస్తుతం భూమిలేని నిరుపేదలు ఎవరూ లేరని చెప్పారు. అధికారులు కూడా ఒకసారి ఆలోచించుకోవాలని రాజకీయ నాయకులు చెప్పారని అక్రమంగా భూ పంపిణీ పాల్పడితే రాబోవు రోజుల్లో అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. విఆర్‌వో నుంచి జిల్లా కలెక్టర్ వరకు ఏ అధికారి తప్పు చేసిన భవిష్యత్తులో వారికి ఇబ్బందులు తప్పవనే విషయాన్ని గుర్తించుకొని భూ పంపిణీ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టాలన్నారు. అధికారులు ఒకసారి ఆలోచించుకుని పేదలకు పంపిణీ చేయనున్న భూ పంపిణీ పేదలకు సంబందించిన జాబితాను కార్యాలయాల్లో అందుబాటులో ఉంచడమే కాకుండా గ్రామ సభలు నిర్వహించి పారదర్శకంగా పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఈ ప్రభుత్వానికి, అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గాజులఖాదర్‌బాషా, మాజీ జెడ్‌పిటిసి మల్లు నర్సా రెడ్డి, పట్టణ అద్యక్షులు బోనమల ఖాదర్‌వలి, మురికినాటి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విఆర్‌ఎలకు ఫేస్ యాప్ ఉత్తర్వులు ఉపసంహరించాలి

తహశిల్దారుకు వినతి

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



గ్రామ రెవెన్యూ సహాయకులకు ఫేస్ యాప్ అమలు చేయకుండా ఉపసంహరించాలని సిఐటియు డిమాండ్ చేసింది. సిఐటియు జిల్లా అధ్యక్షుడు సి.రవికుమార్ ఆధ్వర్యంలో విఆర్‌ఎల సంఘం తహశిల్దారును కలిసి ఫేస్ యాప్ ద్వారా విఆర్‌ఎలకు హాజరు మినహాయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. విఆర్‌ఎలకు స్మార్ట్‌ఫోను సౌకర్యం లేదని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే తమకు నెట్‌వర్క్ సమస్య ఉంటుందని, అలాంటప్పుడు ఫేస్ యాప్ ద్వారా హాజరు కష్టమని వినతిపత్రంలో పేర్కొన్నారు. అందుకే తమకు మినహాయింపు కోరుతున్నామని సిఐటియు అన్నమయ్య జిల్లా కమిటి విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో విఆర్‌ఎల సంఘం నేతలు డి.నరసింహులు, పి.శివయ్య, నారాయణ, శంకర తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని మూడు ఎనుములకు తీవ్ర గాయాలు

రోదిస్తున్న ఎనుముల యజమానులు

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :



అట్లూరు మండలము తుకూరు గ్రామానికి చెందిన తోక భాగ్య సుబ్బమ్మ అనే మహిళకు చెందిన 5 ఎనుములు గత 10 రోజుల నుండి కనపడకపోవడంతో వారు చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఎక్కడ వెతికినా ఆచూకీ కనపడలేదు. అయితే బుధవారం రాత్రి వెంకటశెట్టిపల్లె చెరువు కట్ట పైన గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో లక్ష రూపాయలు విలువ చేసే పాలిచ్చే 3ఎనుములు నడుములు, కాళ్లు, మెడ పూర్తిస్థాయిలో దెబ్బతినడంతో విషయం తెలుసుకున్న ఎనుముల యజమాని తోక భాగ్య సుబ్బమ్మ కుటుంబ సభ్యులు వెంటనే సంఘటనా స్థలం వద్దకు చేరుకొని వారి ఎనుముల వద్ద లబోది బోమంటూ రోదించారు. తాము పాడితోనే జీవనం సాగిస్తున్నామని, అయితే పా లిచ్చే మూడు ఎనుములు గుర్తుతెలియని వాహనం ఢీకొని ప్రమాదానికి గురికావ డంతో తమ పరిస్థితి దయనీయంగా మారిందని వాపోతున్నారు. తమ కుటుంబాన్ని సంబంధించిన నాయకులు, అధికారులు ఆదుకోవాలనికోరుతున్నారు.

## జగనన్న విదేశీ విద్యాదీవెన పేద విద్యార్థులకు వరంలాంటిది

–సాంఘీక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మీ

రాయచోటి.ఫిబ్రవరి02 ప్రభాతవార్త



ఫిబ్రవరి 3వ తేదీన జరిగే జగనన్న విదేశి విద్యాదీవెన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సాంఘీక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మీ అన్ని జిల్లాల కలెక్టర్‌లను ఆదేశించారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి శుక్రవారం అర్హులయిన విద్యార్థులకు జగనన్న విదేశీ విద్యాదీవెన నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. జగనన్న విదేశీ విద్యాదీవెన కార్యక్రమానికి సంబందించి దాదాపు రెండు వందల ఇతర దేశాలలోని యూనివర్శిటిలలో చదువుతున్న విద్యార్థులకు నిధులు జమచేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొట్ట మొదటి సారిగా ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ పేద విద్యార్థులకు విదేశాలలో ఎంబిబిఎస్ విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు. అనంతరం కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న విదేశీ విద్యాదీవెన కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యేటట్లు చూడాలని అధికారులకు సూచించారు. మొట్టమొదటి సారిగా నిర్వహించే కార్యక్రమం గురించి ప్రతి విద్యార్థిని అవగాహన ఉండేటట్లు చూడాలన్నారు.

## జగనన్న పాలనలో అభివృద్ధికి పెద్దపీట

– గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే డా॥ సుధ

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలోనే ప్రజలంతా సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే డా॥ సుధ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో వార్డు కౌన్సిలర్ రత్నమ్మ, వార్డు ఇన్‌ఛార్జ్ సింగసాని శివయ్యల ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రూ.400 కోట్లు ప్రత్యేక నిధులు మంజూరు చేయడం వలన త్రాగునీరు, సాగునీరుతో పాటు మున్సిపాలిటీ కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. మున్సిపాలిటీలో రూ.130 కోట్లు ప్రత్యేక నిధులతో సీసీ రోడ్ల పనులు చేపట్టడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి వార్డులలో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టి ఆహ్వానించడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలో కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హతల ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ధి సాగుతుందన్నారు. ప్రజలలో జగనన్నకు వస్తున్న ప్రజాదరణ చూడలేక ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేస్తున్నాయన్నారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నుండి పొందిన లబ్ధిని వివరిస్తూ వార్డులోని సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వాకమళ్ల రాజగోపాల్ రెడ్డి, కన్వీనర్ యద్దారెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ పుత్తా లక్ష్మీదేవి, వైస్ ఛైర్మన్ నాగం సుబ్బారెడ్డి, ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ హసాన్, షరీఫ్, సింగసాని రాజేష్, గొడుగునూరు ప్రతాప్, పుత్తా శ్రీరాములు, పంగా చెన్నకృష్ణారెడ్డి, 25వ వార్డు కౌన్సిలర్ పుత్తా మహేష్‌తో పాటు పలువురు వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి రగ్బీ ఆటల పోటీలకు అర్హత పొందడం అభినందనీయం

చిట్వేలి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



జాతీయస్థాయి రగ్బీ ఆటల పోటీలకు చిట్వేలి ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు ఎంపికవడం అభినందనీయమని హెచ్ఎం కృష్ణమూర్తి గురువారం పేర్కొన్నారు. 66వ రాష్ట్ర స్థాయి అండర్–17, అండర్–14 బాల బాలికలకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కర్నూలు పట్టణంలో జరిగిన రగ్బీ ఆటల పోటీల్లో తొమ్మిదో తరగతి విద్యార్థులు మహారాణి, చరణ్‌నాయుడు, పదో తరగతి నుంచి సాయిప్రతాప్ రగ్బీలో కడప జిల్లా తరపున పాల్గొని విశేష ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీల్లో కడప జిల్లాను విజేతలుగా నిలబెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున జాతీయ స్థాయి ఆటకు ప్రాతినిథ్యం వహించుటకు అర్హత సాధించార న్నారు. వీరిలో మహారాణి అండర్–14, కడప జిల్లా బాలికల జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి టోర్నమెంట్ అన్ని ఆటల్లో 10 గోల్స్ చేయడం విశేషమని పేర్కొం టూ జాతీయస్థాయి పోటీల్లో గెలవాలని వారిని అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు ఈ సంవత్సరంలో రగ్బీతో పాటు లాంగ్‌జంప్, వాలీబాల్ రాష్ట్రస్థా యి పోటీల్లో పాల్గొన్నారని ఈ విషయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డేవిడ్ ప్రసాద్, పిఇటి జగన్‌ను సహకరించినటువంటి దుర్గరాజుని, ఎన్‌సిసి అధికారి పశువుల రాజశేఖర్‌ను, చిన్నబాబును ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో బాలికల గృహ అధికారి హైమావతి, బాలురవసతి గృహ అధికారులు తిరుపతిరెడ్డి, కిరణ్‌లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఎత్తయిన స్పీడ్ బ్రేకర్లతో వాహనదారులకు ఇక్కట్లు

రోడ్డు మరమ్మత్తులను చేపట్టాలంటున్న పలువురు ప్రజలు

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త :



బద్వేలు–సిద్దవటం ప్రధాన రహదారిలో వెంకటశెట్టిపల్లె మలుపు వద్ద ఎత్తయిన స్పీడ్ బ్రేకర్లు, గుంతలమయంగా మారిన రహదారి వలన వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. కొన్ని నెలలుగా వెంకటశెట్టిపల్లె మలుపు వద్ద పూర్తిస్థాయిలో రోడ్డు మరమ్మత్తులకు గురై ఆ గుంతలలో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందంటూ పలువురు వాహనదారులు వాపోతున్నారు. గుంతలలో ఒక్కసారిగా వాహనాలు వెళ్ళినపుడు వాహనాలు పూర్తిస్థాయిలో దెబ్బతినడం జరుగుతుందంటున్నారు. ముఖ్యంగా వర్షా కాలంలో గుంతల్లో పూర్తిస్థాయిలో నీరు నిలిచినపుడు వాహనదారులకు ఆ గుంతలు కనపడక పోవడంతో చాలా వాహనాలు అక్కడ ప్రమాదానికి గురైన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. చిన్న వాహనాలు వెళ్ళేటపుడు ఎత్తయిన స్పీడ్ బ్రేకర్లు ఉండడం వలన వాహనాలు కింద స్పీడ్ బ్రేకర్లకు తగులుతూ తీవ్ర ఇబ్బందులకు గురికావలసిన పరిస్థితి ఏర్పడిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు వెంకటశెట్టిపల్లె క్రాస్ రోడ్డు వద్ద ఎత్తయిన స్పీడ్ బ్రేకర్లను తొలగించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

**రోడ్డు మరమ్మత్తులను వెంటనే చేపట్టాలి :**



బద్వేలు నుండి కడప వైపు వెళ్ళేటపుడు వెంకటశెట్టిపల్లె మలుపు వద్ద ఎత్తయిన స్పీడ్ బ్రేకర్లతో పాటు గుంతలు ఎక్కువ లోతుగా ఉండడం వలన వాహనాలు గుంతలో పడి దెబ్బతింటున్నాయని, కావున ఆర్ అండ్ బి అధికారులు వెంటనే వెంకటశెట్టిపల్లె మలుపు వద్ద రహదారిపై గుంతలు పూడ్చి మరమ్మత్తులు చేపట్టి వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి.

**– నిమ్మకాయల బీమా రెడ్డి, లైఫ్ మెడికల్ స్టోర్స్, బద్వేలు.**



బద్వేలు నుండి కడప వైపు వెళ్ళేటపుడు వెంకటశెట్టిపల్లె మలుపు వద్ద ఉన్న గుంతలను త్వరలోనే పూడ్చి అక్కడ స్పీడ్ బ్రేకర్లను కూడా తొలగిస్తాం. రోడ్డు మరమ్మత్తులకు 17 లక్షల రూపాయలు టెండరు పిలవడం జరిగింది. అయితే టెండరుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో కొద్దిగా జాప్యం జరుగుతుందని, త్వరలోనే వెంకటశెట్టిపల్లె మలుపు వద్ద గుంతలను పూడ్చి వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు చేపడుతాం.

**– సుధాకర్, ఆర్ అండ్ బి డిఈ.**

## 5న గోవర్ధనగిరిలో పౌర్ణమి పూజలు

మదనపల్లె, ఫిబ్రవరి 2 ప్రబాతవార్త :

పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారినగర్ వద్ద వెలసియున్న గోవర్ధనగిరి శ్రీక్రిష్ణ ఆలయంలో ఈనెల 5న పౌర్ణమి పూజలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు ఒ ప్రకటనలో తెలిపారు. పౌర్ణమి సందర్భంగా ప్రతి నెలా లాగే జరిగే గిరిప్రదక్షణ కార్యక్రమం యదావిధంగా జరుగుతుందన్నారు. భక్తాదులు పౌర్ణమిపూజల్లో పాల్గొనాలని కోరారు.